సాక్షి 24|7
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 27-8-2017

8 9 మట్టికి జై...
Weekend
7 10 ......పేజీల్లో
వినాయకుడు



రసాభాసగా 'టీఎన్‌జీవోస్' ఎన్నికలు

- ఏకగ్రీవానికి మొదట నిరాకరించిన సభ్యులు
- వాగ్వాదం, ఉత్కంఠ నడుమ జిల్లా కమిటీ ఎన్నిక

2లో

-కొత్తగూడెం

నియంత్రృత్వాన్ని తిప్పికొడతాం

- తెలంగాణలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- తక్కువ కులాల హక్కులకై పోరాటాలు
- గ్రామగ్రామాన టీ మాస్ విస్తరణే లక్ష్యం
- రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గద్దర్, తమ్మినేని


2 లో

-చుంచుపల్లి



ర్యాలీలో పాల్గొన్న తమ్మినేని వీరభద్రం, సున్నం రాజయ్య తదితరులు

బోనస్ మైనస్



సేకరించిన ఆకును కల్లాల్లో అప్పగిస్తున్న కార్మికులు(ఫైల్)

- తునికాకు సేకరణ పైనే ప్రభుత్వ దృష్టి...
- కార్మికుల చెల్లింపులకు చెల్లుచీటి
- నాలుగేళ్లుగా అందని బోనస్

ఇల్లెందు: వేసవిలో ఆదివాసీలకు రెండో అతి పెద్ద పంటగా ఆదాయాన్ని చేకూర్చే తునికాకుపై లభించే బోనస్ నాలుగేళ్లుగా అందడం లేదు. సీజన్‌లో సేకరించిన తునికాకును దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీడీ కంపెనీలు కొనుగోలు చేస్తుంటాయి. కంపెనీలు పోటీపడి టెండర్ల ద్వారా కొనుగోలు చేసిన తునికాకు వల్ల ప్రభుత్వానికి లాభాలు చేకూరుతుంటాయి. తద్వారా లభించిన ఆదాయంలో కొంత మొత్తాన్ని కార్మికులకు బోనస్ రూపంలో చెల్లించాలని నాటి సీఎం వైఎస్ఆర్ ఈ పంపిణీ విధానాన్ని ప్రవేశ పెట్టారు. తద్వారా వేలాది మంది కార్మికులకు

మిగతా 2వ పేజీలో ▶

రసాభాసగా 'టీఎన్‌జీవోస్' ఎన్నికలు

కొత్తగూడెం: ఏకగ్రీవం.. నామినేషన్ల పర్వం.. మళ్లీ ఏకగ్రీవం... ఇదీ జిల్లా టీఎన్‌జీవోస్ నూతన కమిటీ ఎన్నికలో చోటు చేసుకున్న పరి స్థితి. ఊహించని మలుపులు, గందరగోళాలు, వాగ్వాదాల నడుమ ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన హైడ్రామా చివరకు ఏకగ్రీవం దిశగా మళ్లింది. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తర్వాత తొలిసారిగా జరిగిన తెలం గాణ గెజిటెడ్ అధికారుల సంఘ జిల్లా కమిటీ ఎన్నిక రసాభాగా జరిగింది. కేంద్ర సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేయటానికి జరిపి న ప్రయత్నాలు బెడిసికొట్టాయి. జిల్లాలోని రెండు వర్గాలకు చెందిన నాయకులు పోటీ పడటంతో ఎన్నిక అని వార్యం అయింది. కొత్తగూడేనికి చెందిన కొంత మంది నాయకులు ఎన్నికల పరిశీలన కమిటీతో వాగ్వాదానికి దిగా రు. ఏకగ్రీవానికి తాము అంగీకరించబోమని, ఎన్నికలు నిర్వహిం చాలని పట్టు బట్టారు. దీంతో చేసేది లేక నామినేషన్లు స్వీకరించిన అనంతరం మళ్లీ రాష్ట్ర పెద్దలు రంగప్రవేశం చేసి సర్దిచెప్పడంతో కొంతమంది నామినేషన్ల ఉపసంహరణకు అంగీకరించారు. దీంతో సోమవారం ఏకగ్రీవ కమిటీని ప్రకటించనున్నారు.

ఎన్నికలు జరపకపోతే జిల్లా దాటి పోనివ్వం..

తొలుత ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర కమిటీ సభ్యులు ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర సంఘ కమిటీ సూచనల మేరకు ఎన్నిక ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల ఎన్నిక ఏకగ్రీవం అయిందని, ఇదే సంప్రదాయాన్ని భద్రాద్రి జిల్లాలోనూ కొనసాగించాలని కోరారు. తెలంగాణ సాధనలో ఉద్యమం, పోరాటాలలో కీలకంగా పాల్గొన్న కొత్తగూడేనికి చెందిన ఎ.వి.రామారావు, భద్రాచలానికి చెందిన చల్లగుళ్ల నాగేశ్వరరావు పేర్లు పరిశీలనలోకి వచ్చా యి. అయితే చల్లగుళ్ల నాగేశ్వరరావుకు పదవీ విరమణ మరో 18 నెలలు మాత్రమే ఉండటంతో జిల్లా అధ్యక్ష పదవికి అతని పేరును ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరిగింది. దీంతో కొత్తగూడేనికి చెందిన సంఘ నాయకులు సభ్యులు ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల అధికారిగా వచ్చిన వారితో వాగ్వాదానికి దిగా రు. ఏడాది క్రితం జిల్లా ఏర్పడిన తరువాత నూతన కమిటీని పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియలో నియమిస్తామని రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారని, ఆ ప్రకారమే కమిటీని ఎన్నుకోవా లని వాగ్వాదానికి దిగారు. ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల సంఘ ప్రతిష్ట దెబ్బతింటుందని, దీనివలన ఐక్యత లోపిస్తుందని, ఎన్నికల ప్రకారమే కమిటీని ఏర్పాటు చేయాలని పట్టు బట్టారు. ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన ఉపేం దర్‌రెడ్డి ఎదుట కూడా ఇదే విషయాన్ని వారు స్పష్టం చేశారు. ఎవరు గెలిచినా, ఓడినా అది ప్రజాస్వామ్య బద్ధంగా, పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ ద్వారానే చేపడితేనే తాము అంగీకరిస్తామని, లేకుంటే ఎన్నికల ప్రక్రియకు వచ్చిన వారిని జిల్లాను దాటి పోనివ్వమని హెచ్చరించారు. మహిళా సభ్యులు సైతం వీరికి జతకావడంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో ఉపేందర్‌రెడ్డి రాష్ట్ర నాయకులతో చర్చించిన అనంతరం ఎన్నికల ప్రక్రియను చేపట్టడానికి నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు.

నామినేషన్ల ఉపసంహరణ...
ఏకగ్రీవ కమిటీ..

సాయంత్రం 4 గంటలకు నామినేషన్లు స్వీకరించిన అధికారులు పలు దఫాలు ఇరు ప్యానళ్ల నాయకులతో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏకగ్రీవ కమిటీనే ఎన్నుకోవాలని భావించిన కేంద్ర కమిటీ నాయకులు సైతం నాయకుల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందిం చారు. చల్లగుళ్ల నాగేశ్వరరావుకు కేంద్ర కమిటీలో అవకాశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అనంతరం ఎ.వి.రామారావుకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించేలా సర్దుబాటు చేశారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు గందరగోళంగా నడిచిన ఎన్నికల ప్రక్రియ ఏకగ్రీవం దిశగా మళ్లింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జయరాజు వ్యవహరించగా, టీఎన్‌జీవోస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామయ్య, ప్రధాన కార్యదర్శి విజేత తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్‌జీవోస్) నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ.రామారావు (ప్రభుత్వ పాలిటెక్నిక్), కార్యదర్శిగా బాలకృష్ణ, ట్రెజరర్‌గా ఎస్‌కె.ఇమ్రాన్ పాషా, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా హబీమ్ అల్లాహ్‌బేగ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎస్.అమ్మని, జాయింట్ సెక్రటరీలుగా ఆర్.శివలింగం, ఎస్.కె.జానిమియా, డి.పద్మావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి.వెంకటేశ్వర్లు, ఆఫీస్ సెక్రటరీగా జి.ఉషతోపాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

బోనస్.. మైనస్..

▶మొదటి పేజీ తరువాయి

అదనపు ఆదాయం లభించేది. అయితే 2012 నుంచి బోనస్ చెల్లించకపోవడంతో కార్మికులు బోనస్‌పై ఆశలు వదులుకున్నారు. దీనికి తోడు ఏటా ఆకు సేకరణ కూడా తగ్గిపోతోంది. రెండేళ్లుగా అడవులను దహనం చేయకుండా చెలకల్లో ఉండే తునికి చెట్ల మోడెం కొట్టడం, ప్రూనింగ్ ప్రక్రియకే అటవీశాఖ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రూనింగ్, ఆకు సేకరణతో వచ్చిన ఆదాయంతోనే సర్దుకుంటోంది. తమ బోనస్ చెల్లించాలంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్మికులు పలు దఫాలుగా ఆందోళన చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవటంతో ఆశలు వదులుకున్నారు.

గూడెం సర్కిల్‌లో 37 యూనిట్లు..

కొత్తగూడెం సర్కిల్‌లో 2012లో 37యూనిట్లలో 5, 42, 02, 916 స్టాండర్డ్ బ్యాగులకు రూ.13, 56, 21, 154 బోనస్ ఇటీవలే విడుదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా 144 యూనిట్లలో 18, 24, 17, 609 స్టాండర్డ్ బ్యాగులకు గానూ రూ. 29.16 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రాష్ట్రంలోనే కొత్తగూడెం సర్కిల్‌లో అత్యధికంగా బోనస్ నిధులు వచ్చాయి. అయితే 2012లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాగా బోనస్ విడుదల అయ్యే నాటికి ఉమ్మడి జిల్లాలోని మండలాలు నాలుగు జిల్లాల్లోకి వెళ్లాయి. కొన్ని మండలాలు ఏకంగా రాష్ట్రం మారిపోయాయి. దీంతో ఆయా జిల్లాల్లోకి వెళ్లిన మండలాలకు బోనస్ చేరటం కష్టమే. ప్రస్తుతం విడుదలైన బోనస్ కూడా భద్రాద్రి జిల్లాలోని ఆయా డివిజన్‌లలో ఉన్న యూనిట్లకు వర్తించేలా విభజించి అందజేశారు. నాలుగైదు ఏళ్ల తర్వాత 2012 బోనస్‌కు మోక్షం కలిగిందంటే ఇక మిగిలిన ఏళ్లకు చెల్లించాల్సిన బోనస్ పరిస్థితి ఏంటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

2012 సంవత్సరానికి విడుదల చేసిన బోనస్ వివరాలిలా...

యూనిట్లు	సర్కిల్	డివిజన్	స్టాండర్డ్ బ్యాగులు	విడుదలైన బోనస్ రూ.లు
01	కొత్తగూడెం	భద్రాచలం	41, 86, 935	2, 38, 35, 514
02	కొత్తగూడెం	మణుగూరు	23, 07, 248	53, 66, 586
04	కొత్తగూడెం	పాల్వంచ	79, 69, 378	1, 54, 25, 045
03	కొత్తగూడెం	కొత్తగూడెం	57, 49, 428	1, 63, 50, 910
06	కొత్తగూడెం	ఇల్లెందు	1, 04, 70, 537	3, 41, 23, 770
08	కొత్తగూడెం	మహబూబాబాద్	68, 64, 854	1, 19, 49, 696
13	కొత్తగూడెం	గూడూరు	1, 66, 54, 918	2, 85, 69, 633

ఒక సంవత్సరం బోనస్ విడుదలైంది



2012 సంవత్సరానికి చెందిన తునికాకు బోనస్ విడుదలైంది. విడుదలైన నిధులను కల్లాల వారీగా ఆనాడు ఆకు సేకరించిన కార్మికుల జాబితా ప్రకారం చెల్లించాల్సి ఉంది. నిధులు బ్యాంకులో జమ అయిన వెంటనే యూనిట్, కల్లాల వారీగా చెల్లిస్తాం.

– అశోక్‌కుమార్, ఎఫ్‌డీఓ, ఇల్లెందు

శెభాష్ '141'

ఒకేసారి రక్తదానం చేసిన 114 మంది..



రక్తదానం చేస్తున్న పోలీసులు

భద్రాచలం: మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో రేయింబవళ్లు విధులు నిర్వహించే సీఆర్‌పీఎఫ్ పోలీసులు, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటూ శహబాష్ అనిపించుకుంటున్నారు. భద్రాచలంలోని 141 బెటాలియన్‌కు చెందిన కమాండెంట్‌తో సహా 114 మంది పోలీసులు ఒకేసారి రక్తదానం చేశారు. భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలోని వైద్యుల బృందం సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు వెళ్లి రక్తం సేకరించారు. వినాయక చవితి రోజున జరిగిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా కమాండెంట్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలపాల నియంత్రతో పాటు, సేవా కార్యక్రమాల్లోనూ తాము ముందుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రెండవ కమాండెంట్ కైలాశ్ చంద్ర, డిప్యూటీ కమాండెంట్ ఉమాకాంత్, అసిస్టెంట్ కమాండెంట్‌లు గీత, టి.కిరణ్‌కుమార్, సతీష్‌కుమార్, వైద్యులు సీహెచ్ నరేష్, పి.విజయ్‌కుమార్, ఆర్‌ఎంఓ డాక్టర్ యుగందర్, ప్రత్యేక నిపుణులు డాక్టర్ ముదిగొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భర్తపై భార్య హత్యాయత్నం

చిచ్చురేపిన పోలవరం పరిహారం

అశ్వారావుపేటరూరల్: పోలవరం పరిహారం డబ్బుల విషయంలో భార్య, భర్తల మధ్య జరిగిన వివాదంలో భర్తపై కిరోసిన్ పోసి నిప్పంటించిన ఘటన శనివారం రాత్రి జరిగింది. బాధితుడు, బంధువుల కథనం ప్రకారం... అశ్వారావుపేట మండలం దబ్బతోగు గ్రామానికి చెందిన వికలాంగుడు కనుముల రాముడుకు కొద్ది రోజుల క్రితం ఏపీలోని వేలేరుపాడు మండలం యడవల్లి గ్రామంలో గల పొలానికి పోలవరం ప్రాజెక్టు ముంపు కారణంగా రూ.16 లక్షల పరిహారం వచ్చింది. ఈ డబ్బును రాముడు, అతని తమ్ముడు, అక్కాచెల్లెలు వాటాలుగా పంచుకున్నారు. మిగిలిన సుమారు రూ.8 లక్షలతో రాముడు స్వగ్రామంలో భవనం నిర్మించుకున్నాడు. ఇంకొంత డబ్బు మిగలగా నిత్యం మద్యం తాగుతూ దుబారా చేస్తున్నాడని భార్య లక్ష్మి అతడితో తరచూ ఘర్షణ పడుతుండేది. ఈ క్రమంలో శనివారం రాత్రి కూడా ఇరువురి మధ్య గొడవ జరగగా, ఇంట్లో ఉన్న కిరోసిన్‌ను భర్తపై పోసి నిప్పు అంటించి హత్యాయత్నానికి పాల్పడింది. తీవ్రంగా గాయపడిన రాముడును 108లో అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఏఎస్‌ఐ శంకర్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నియంతృత్వాన్ని తిప్పికొడతాం

చుంచుపల్లి: పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, నియంతృత్వ విధానాలను తిప్పికొడతామని, అందుకోసమే తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) ఆవిర్భవించిందని టీ మాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గద్దర్, తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. కొత్తగూడెం క్లబ్‌లో శనివారం జరిగిన టీ మాస్ జిల్లా ఆవిర్భావ సదస్సులో వారు మాట్లాడారు. పాలకులు ప్రజల అవసరాలను గుర్తించకుండా ఒంటెద్దు పోకడను కొనసాగిసున్నారని విమర్శించారు. తెలంగాణ తన ఒక్కడి జాగీరే అన్నట్టుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడమే తన ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని ఇతర పార్టీలను చులకనగా చూస్తున్నారని అన్నారు. కేంద్రంలో పెద్ద మోడీ, రాష్ట్రంలో చిన్న మోడీ పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా అభివృద్ధిలో ఒరిగిందేమీ లేదన్నారు. విద్య, వైద్య రంగాలను విస్మరిస్తున్నారని, చివరికి పేదవాడికి అందించే రేషన్ సరుకుల్లోనూ కోత విధించారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న కేసీఆర్.. ఇప్పుడు వారి భూములనే లాక్కునేలా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.

282 సంఘాలతో టీ మాస్..

ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సమానత్వాలను సాధించుకోవడానికి తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక కేంద్ర బిందువుగా నిలవబోతోందని అన్నారు. 282 కుల సంఘాలు, ప్రజా సంఘాలతో ఏర్పడిన టీ మాస్ రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన విస్తరించి అభ్యుదయ శక్తిగా ఎదుగుతుందన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ప్రస్తుతం దోపిడీ, దొరల పాలన సాగుతోందని విమర్శించారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో తోలు మందం ప్రభుత్వాల పాలన కొనసాగుతోందని ఎద్దేవా చేసారు. వాటిలో చలనం తీసుకరావడానికి ముల్లకర్ర సరిపోదని, గడ్డపలుగే కావాలని.. రాబోయే రోజుల్లో ఆ గడ్డపలుగు టీ మాస్ కాబోతుందని హెచ్చరించారు. ప్రభుత్వాల నియంతృత్వ ధోరణులను ఛేదించి ప్రజల హక్కులను కాపాడటానికి, బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడానికి టీ మాస్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న గద్దర్, పక్కన ఎమ్మెల్యే రాజయ్య

ఇన్ని సంఘాలూ ఏకతాటిపైకి రావడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. మొదట స్థానిక ఓల్డ్ డిపో నుంచి క్త్గాగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సులో టీ మాస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ జాన్‌వెస్లీ, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, ఎమ్మెల్యే సున్నం రాజయ్య, ప్రభంజన్ నాయక్, శోభన్ నాయక్, జిల్లా కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి, నాయకులు గొడ్ల మోహన్‌రావు, జేబీ శౌరి, నవతన్, కూసపాటి శ్రీనివాస్, మల్లెల రామనాథం, అన్నవరపు సత్య నారాయణ, దూడల బుచ్చయ్య, రామచంద్రం, గుగులోతు ధర్మా, జునుమాల నగేష్, తాటిపర్తి అనిల్, మంగీలాల్ పాల్గొన్నారు.

చెల్లీ.. వెళ్తున్నా..!


వర్ధన్ మృతదేహం

అశ్వారావుపేటరూరల్:

అతివేగం.. అజాగ్రత్త.. ప్రమాదానికి కారణమైంది. ఒక యువకుడి నిండు ప్రాణాన్ని బలిగొంది. ఓ తల్లిని తీవ్రంగా గాయపరిచింది.

ఏపీలోని కుక్కునూరు మండలం నగరం (సీతారామనగరం) గ్రామస్తుడు బద్దెపాటి వర్ధన్(20), గర్భవతైన తన చెల్లిని చూసేందుకని తల్లి సుజాతతో కలిసి ద్విచక్ర వాహనంపై శనివారం ఉదయం టీ నర్సాపురం గ్రామం బయల్దేరాడు. అశ్వారావుపేట మండలంలోని నందిపాడు అటవీ ప్రాంతం మీదుగా బైక్ వేగంగా వెళుతోంది. చెల్లితో మాట్లాడాలనిపించిందేమో... ఫోన్ చేశాడు. నవ్వుతూ.. నవ్విస్తూ కాసేపు కబుర్లు చెప్పాడు. ఆ తరువాత, వెనుక కూర్చున్న అమ్మకు ఇచ్చాడు. ఆమెలోనూ చెప్పలేనంత ఆనందం..! ఇంకాసేపట్లో బిడ్డ వద్దకు చేరుకుంటుంది. అప్పుడు తీరిగ్గా అన్నీ మాట్లాడుకోవచ్చు. అన్నీ చెప్పొచ్చు. ఊహూ.. కన్న తల్లికి అలా అనిపించదు కదా!! ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలంటూ కూతురికి ఏవేవో చెబుతోంది. అవన్నీ వింటూ వర్ధన్ నవ్వుకుంటున్నాడు. 'ఇంకొక ఆర్నెల్లలో చెల్లి తల్లవుతుంది. అమ్మ అమ్మమ్మవుతుంది. నేను మామనవుతాను. ముగ్గురికీ ప్రమోషన్..'' తియ్యటి తలుపులతో అతడి మనసు దూది పింజలా ఎక్కడెక్కడో తేలియాడుతోంది... బైక్ వేగం పుంజుకుంది. ముత్యాలమ్మ ఆలయం సమీపంలోకి రాగానే...

ఆమె ప్రసన్న..
గర్భవతి..
మూడోనెల.

ఆమెను చూసేందుకు అన్న, తల్లి కలిసి బైక్‌పై బయల్దేరారు. అన్న నుంచి ఫోన్. "చెల్లీ.. మేమొస్తున్నాం. మార్గమధ్యలో ఉన్నాం.." ..ఉత్సాహంగా ఏవేవో కబుర్లు చెప్పాడు. ఆ తరువాత, వెనుక కూర్చున్న అమ్మకు ఫోన్ ఇచ్చాడు. ఆమెలోనూ అదే ఆనందం..! తాను త్వరలో అమ్మమ్మను కాబోతున్నానన్న ఆనందపారవశ్యం..!! బిడ్డకు జాగ్రత్తలు చె..బు..తో..ం..ది...

'ఢాం'

పెద్ద శబ్దం. ఫోన్ కట్టయింది. ఏం జరిగింది..?!


రోదిస్తున్న ప్రసన్న

'ఢాం'..

బైక్ అదుపుతప్పింది.. పెద్ద శబ్దంతో చెట్టును ఢీకొంది. ఏం జరిగిందో తెలుసుకునే స్థితిలో వారిద్దరూ లేరు. తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయారు. స్థానికులు వెంటనే సమీపంలోగల ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి చేర్చారు. కొద్దిసేపటి తరువాత.. ఈ లోకం నుంచి వర్ధన్ వెళ్లిపోయాడు. తల్లి సుజాత పరిస్థితి విషమించింది. ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. వారి బంధువుల ఫిర్యాదుతో ఏఎస్‌ఐ శంకర్‌రావు కేసు నమోదు చేశారు.


తీవ్రంగా గాయపడిన తల్లి సుజాత

ఏమైంది..?

ఏమిటా శబ్దం..? మాట్లాడుతుండగానే అమ్మ గొంతు మూగబోయిందేమిటి? ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తున్నదేమిటి? టీ నర్సాపురం గ్రామంలోని మెట్టినింటిలో ఉన్న ప్రసన్నలో భయం.. టెన్షన్. మూడు రోజుల కిందట అన్న వర్ధన్ ఒక్కడే వచ్చాడు. శనివారం రోజున అమ్మను తీసుకొస్తానని వెళ్లాడు. వారికేమైంది..?

ట్రింగ్..

'ట్రింగ్.. ట్రింగ్'.. ఫోన్ మోగింది. అన్న ఫోనే..! పోయిన ప్రాణం లేచొచ్చినట్టయింది ఆమెకు. ఫోన్ ఎత్తింది. అటు నుంచి మాట్లాడుతున్నది అన్న కాదు.. అమ్మ కాదు.. మరెవరో..!? ఆమెకు కళ్లు తిరిగినంత పనైంది. యాక్సిడెంట్ జరిగిందట.. అమ్మను, అన్నను ఆస్పత్రిలో చేర్చారట. ప్రసన్న ఏడుస్తోంది. భర్త, కుటుంబీకులతో కలిసి ఆ ఆస్పత్రికి బయల్దేరింది. అప్పటికే అక్కడకు బంధువులు వచ్చారు. వర్ధన్.. భద్రాచలంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు, తండ్రి అనిల్.. ఆర్టీసీలో కాంట్రాక్ట్ డ్రైవర్. ''అన్నా.. వెళ్లొస్తానన్నావు.. రాకుండానే వెళ్లావు...'' గుండె అవిసేలా ప్రసన్న రోదిస్తోంది. అక్కడున్న బంధువుల్లో ఎవరో ఆమెను ఓదారుస్తూ ఇలా అంటున్నారు..

''ఊరుకో.. ఊరుకో.. వస్తాడులే..
నీకు కొడుకుగా తిరిగొస్తాడేమోలే...''!!??

ఆ ఇద్దరు పిల్లలకు..

అప్పుడే నూరేళ్లు

ఆ పాప పేరు కావ్య. వయసు ఆరేళ్లు.
ఆ బాబు పేరు సంపత్. వయసు మూడేళ్లు.
చిన్న వయసులోనే వీరిద్దరికీ నూరేళ్లు నిండాయి...
ఓరి దేవుడా..!
వీరిని అల్పాయుష్కులుగా ఎందుకు పుట్టించావ్.?!
ఓరి యముడా...!
అప్పుడే ఎందుకు తీసుకెళ్లావ్..?!

దమ్మపేట(అశ్వారావుపేట)/ఆళ్లపల్లి(పినపాక):

- కోళ్ల వ్యాను.. మృత్యు రూపంలో దూసుకొచ్చింది. ఆరేళ్ల చిన్నారిని బలిగొంది. దమ్మపేట మండలం సుధాపల్లి వద్ద శనివారం సాయంత్రం ఈ దర్ఘటన జరిగింది. సుధాపల్లికి చెందిన వాడే వీరస్వామి కూతురు కావ్య(6), శనివారం సాయంత్రం ఒక్కతే రోడ్డు దాటుతోంది. అదే సమయంలో పాల్వంచ నుంచి సత్తుపల్లికి వేగంగా వెళుతున్న కోళ్ల వ్యాన్, ఆ చిన్నారిని ఢీకొంది. ఆగకుండా వెళ్లింది. తీవ్రంగా గాయపడిన కావ్య, సత్తుపల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఎస్‌ఐ జలకం ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. ఆగకుండా వెళ్లిన ఆ వ్యాన్‌ను స్థానికులు వెంబడించి గండుగులపల్లి సమీపంలో పట్టుకున్నారు. పోలీసులకు అప్పగించారు.
- అమ్మ కోసం వెళుతున్న ఓ చిన్నారిని వాగు మింగేసింది. ఆళ్లపల్లి మండలం పాతూరు గ్రామానికి చెందిన గొగ్గెల లక్ష్మయ్య–సునీత దంపతులు తమ మూడేళ్ల చిన్నారి సంపత్‌ను తీసుకుని గురువారం పొలం పనులకు వెళ్లారు. సాయంత్రం 4.00 గంటల సమయంలో వర్షం మొదలైంది. వర్షం ఎక్కువైతే వాగు దాటడం కష్టమవుతుందేమోనని ఆ తల్లి భయపడింది. కొడుకును బాబాయితోపాటు ఇంటికి పంపింది. ఇంటి వద్దకు వెళ్లగానే.. అమ్మ కావాలంటూ ఆ చిన్నారి ఏడవసాగాడు. కొద్దిసేపటి తరువాత.. దారిని గుర్తుపెట్టుకుని, ఒక్కడే బయల్దేరాడు. అతడిని ఎవరూ గమనించలేదు. మార్గమధ్యలోగల జల్లేరు వాగు ఉధృతికి ఆ చిన్నారి కొట్టుకుపోయాడు. శుక్రవారం తెల్లవారుజామున ఆళ్లపల్లి సమీపంలోని చెక్‌డ్యాం వద్ద శవమై కనిపించాడు.


చిన్నారి సంపత్ మృతదేహం

గ్యాస్ రీఫిల్లింగ్‌పై టాస్క్‌ఫోర్స్ కన్నెర్ర

- నగరంలోని తొమ్మిది కేంద్రాలపై దాడులు
- 124 సిలిండర్లు స్వాధీనం


స్వాధీనపర్చుకున్న సిలిండర్లతో టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది

ఖమ్మంక్రైం: నగరంలో కొన్నేళ్లుగా నిరాటంకంగా సాగుతున్న గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు కన్నెర్ర చేశారు. పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆదేశంతో తొమ్మిది కేంద్రాలపై శనివారం దాడులు చేశారు. ఈ కేంద్రాల సమీపంలోని పొదల్లో దాచిన సిలిండర్లను కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెతికి తీసుకొచ్చారు. పెద్దవి 30, చిన్నవి 94 సిలిండర్లు, రీఫిల్లింగ్ సామగ్రి స్వాధీనపర్చుకున్నారు. గృహోపయోగ సిలిండర్ల నుంచి గ్యాస్‌ను వాహనాలకు, ఇతరత్రా అవసరాలకు నింపి ఇస్తున్నారంటూ కమిషనర్‌కు ఫిర్యాదు అందింది. దీనిపై కమిషనర్ తీవ్రంగా స్పందించారు. ఆయన ఆదేశంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు విస్తృతంగా దాడులు చేశారు. ఏసీపీ ఇస్మాయిల్, సీఐలు ఆంజనేయులు, సదానిరంజన్, ఎస్‌ఐ కరుణాకర్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ సునీల్‌రెడ్డి, సిబ్బంది రాకేష్, అలీ, జామాల్, మల్లేష్, కోటి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఖాతాలోని నగదు మాయం

సత్తుపల్లి: బ్యాంక్ ఖాతాదారుడిని ఆన్‌లైన్ దొంగ బురిడీ కొట్టించాడు. నగదు కాజేశాడు. సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన ఎస్‌కె.మహబూబీ తండ్రి సోందుకు ఇటీవల భూపరిహారం డబ్బులు వచ్చాయి. ఆయన తన ఇద్దరు కుమార్తెలకు చెరొక రెండులక్షల రూపాయల చొప్పున బహుమానంగా ఇచ్చారు. ఆయన కూతురు మహబూబీ పేరు మీద సత్తుపల్లి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో ఖాతా ఉంది. తండ్రి ఇచ్చిన డబ్బును ఆమె తన ఖాతాలో వేసుకుంది.

బ్యాంక్ మేనేజర్‌ని మాట్లాడుతున్నా...

ఆమె సెల్ ఫోన్‌కు గురువారం ఎవడో ఫోన్ చేశాడు. బ్యాంక్ మేనేజర్‌ను మాట్లాడుతున్నానని అన్నాడు. ''మీ ఏటీఎం కార్డు బ్లాక్ అవుతుంది. మీ డబ్బులు పోతాయి. అలా జరగకుండా మేం చూస్తాం. మీ ఏటీఎం కార్డు నెంబర్, పిన్ నెంబర్ చెప్పండి'' అని అడిగాడు. వాడు అడిగినవన్నీ ఆమె చెప్పేసింది. నగదును ఖర్చు చేసినట్టుగా గంట వ్యవధిలోనే ఆమె సెల్ ఫోన్‌కు వరుసగా మెసేజ్‌లు వచ్చాయి. ఒకచోట రూ.20వేలు, మరోచోట రూ.12వేలు.. కేవలం గంట వ్యవధిలోనే రూ.80వేలు ఖర్చు చేసినట్టుగా మెస్సేజ్‌లు వచ్చాయి. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమెకు వచ్చిన ఫోన్ నెంబర్ బీహార్‌కు చెందినదిగా తేలింది. ఆమె కార్డు ద్వారా షాపింగ్ చేసినట్టుగా మెస్సేజ్‌లలో ఉంది.

మోసగాళ్లే ఫోన్ చేస్తారు.. బ్యాంక్ అధికారులు చేయరు

''మీకు ఎవరైనా ఫోన్ చేసి బ్యాంక్ అకౌంట్ నెంబర్, పిన్ నెంబర్, ఇతరత్రా ఏ వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దు. చెప్పారంటే.. మీ ఖాతా నుంచి డబ్బు మాయమైనట్టే'' అని సత్తుపల్లి పట్టణ సీఐ ఎం.వెంకటనర్సయ్య హెచ్చరిస్తున్నారు. ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ.. ''ఏ బ్యాంక్ నుంచి కూడా ఏ ఒక్క అధికారిగానీ, ఉద్యోగిగానీ మీకు పొరపాటున కూడా ఫోన్ చేయరు. ఒకవేళ చేసినా.. బ్యాంకుకు రమ్మంటారేగానీ.. మీ ఖాతా వివరాలు, పిన్ నెంబర్, ఆధార్ నెంబర్ అడగరు. అలా ఎవరైనా అడిగితే... ఆ అడిగిన వ్యక్తి కచ్చితంగా మోసకారుడేనని గ్రహించండి. ఎటువంటి వివరాలూ చెప్పవద్దు. ఇటువంటి ఆన్‌లైన్ మోసగాళ్లు కొందరు అనేకమంది అమాయకులను ఇలాగే మోసగిస్తున్నారు. ఎవరికి వారు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలి. ఆ తరువాత తీరిగ్గా బాధపడినా ప్రయోజనముండదు'' అని చెప్పారు. మహబూబీ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

బామ్మర్దిని చంపేశాడు


ఉపేందర్ మృతదేహం

రఘునాథపాలెం(ఖమ్మం): బావ దాడిలో తీవ్రంగా గాయపడిన బామ్మర్ది మృతిచెందాడు. వినాయక చవితి పండగ రోజున రఘునాథపాలెంలో ఈ విషాదం జరిగింది. ఎస్‌ఐ గోపి తెలిపిన వివరాలు..

రఘునాథపాలెం గ్రామస్తులు ఈలప్రోలు గౌరయ్య, రమణ దంపతుల కుమార్తె లక్ష్మి, అదే గ్రామానికి రంజాన్ వలీ ప్రేమించుకున్నారు. 2004లో మతాంతర వివాహం చేసుకున్నారు. అదే గ్రామంలోని మోడల్ కాలనీలో నివసిస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు. ఈ దంపతుల మధ్య విభేదాలు తలెత్తాయి. అతడు తన భార్యాపిల్లలను ఇంటిలోనే తరచుగా వదిలేసి ఎటో వెళుతుండేవాడు. ఇటీవల తలాక్ నోటీస్ కూడా పంపాడు. ''మాట్లాడాల్సుంది. రావాలి'' అంటూ, ఈ నెల 24వ తేదీ రాత్రి 9.00 గంటల సమయంలో తన భార్య కుటుంబీకులకు రంజాన్ వలీ కబురు చేశాడు. లక్ష్మి తండ్రి గౌరయ్య, తల్లి రమణ, సోదరులు ఉపేందర్, రామక్రిష్ణ కలిసి రంజాన్ వలీ వద్దకు వెళ్లారు. వీరు వెళ్లగానే, మంచం కోడుతో ఉపేందర్ తలపై రంజాన్ వలీ గట్టిగా కొట్టాడు. తీవ్ర గాయాలయ్యాయి. అడ్డుగా వెళ్లిన గౌరయ్య, రమణ, రామక్రిష్ణపై కూడా దాడి చేశాడు. గౌరయ్యకు చేయి విరిగింది. ఉపేందర్‌ను వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. అతడు ఆస్పత్రిలోనే శనివారం మృతిచెందాడు. రంజాన్ వలీకి తమ్ముడు హిమామ్ వలీ, తమ్ముడి భార్య మీరాబీ, చెల్లెళ్లు సుభాన్‌బీ, సైదాబీ, బావలు సిద్దిక్, రంజాన్ వలీ, మేనత్త కొడుకు వలీ సహకరించారు. మృతిచెందిన ఉపేందర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇతడి తల్లి రమణ ఫిర్యాదుతో మొత్తం ఎనిమిది మందిపై ఎస్‌ఐ గోపి కేసు నమోదు చేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
32.6°/25.2°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శనివారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	4,600	3,000
కందులు	4,350	3,800
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	--	--
మిర్చి తాలు	--	--
పత్తి	5,000	3,800

–ఖమ్మం, వ్యవసాయం

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	133	156

లాభాల బాటలో ఆర్టీసీ

- అవసరమైన ప్రాంతాలకు అదనపు బస్సులు
- డివిజనల్ మేనేజర్ జగన్



మాట్లాడుతున్న జగన్

ఏన్కూరు(వైరా): ఉమ్మడి జిల్లాల్లో ఆర్టీసీ లాభాల బాటలో ఉందని ఆర్టీసీ ఖమ్మం డివిజనల్ మేనేజర్ జి.జగన్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆర్టీసీ రూ.5.50 కోట్ల లాభాల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు.

అవసరమైన ప్రాంతాల్లో అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఖమ్మం, సూర్యాపేట, కోదాడ, భద్రాచలం, ఇల్లెందు, కొత్తగూడెం, వెంకటాపురం రూట్లలో ప్రయాణికులను పిలిచి ఎక్కించుకునే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. బస్టాండ్లలో ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. వైరా, తల్లాడ బస్టాండులను పరిశీలించినట్లు తెలిపారు. అతి వేగంతో బస్సులు నడిపే డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పండగ సీజన్‌లో బస్సులు పెంచి ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తున్నామన్నారు. ఏన్కూరు మండలంలో నాచారం శ్రీ అద్భుత వేంకటేశ్వర స్వామి సన్నిధికి బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ శ్రీకృష్ణ, డిపో మేనేజర్ శ్రీహర్ష, పీఓ నగేష్ పాల్గొన్నారు.

నిస్వార్థ సేవలకే పారాలీగల్ వలంటీర్లు

సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

ఖమ్మంలీగల్: న్యాయసేవా సంస్థలకు, సమాజంలోని న్యాయార్థులకుల మధ్య నిస్వార్థ సేవలందించేందుకు పారా లీగల్ వలంటీర్లు కృషి చేయాలని ఖమ్మం జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం మహిళా సంఘాలకు న్యాయ సేవాసంస్థ ఉద్దేశాలు, వివిధ చట్టాలను ఆయన వివరించారు. చట్టాల అవసరం ఉన్నవారు సమాజంలో చాలా మంది ఏమి చేయాలో తోచని స్థితిలో ఉన్నారని, వారిని న్యాయసేవా సంస్థల వైపు నడిపించే ప్రధానోద్దేశంతోనే పారాలీగల్ వలంటీర్లు పనిచేస్తారని తెలిపారు. పారాలీగల్ వలంటీర్లు పూర్తిగా ఉచిత సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. న్యాయ సేవా సంస్థలు అందించే సేవలను వివరిస్తూ న్యాయ సహాయం, లోక్ అదాలత్, న్యాయచైతన్య సదస్సులను వివరించారు. వినియోగదారుల హక్కులను వివరించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు ఆర్.సుధీర్‌సింగ్ మాట్లాడుతూ న్యాయార్థులకు ఉచితసేవలను అందించే లక్ష్యంలో వలంటీర్లు పనిచేస్తారన్నారు. న్యాయవాది వెంకయ్య మాట్లాడుతూ ఉచితంగా అందించే సేవ ఇచ్చే సంతృప్తి వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

చింతకాని(మధిర): పత్తి పంటపై ఆశించే పురుగులపై సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల రైతులకు సూచించారు. చింతకానిలో పత్తి పంటలను శనివారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ బీటీ పత్తిపై ఆశించిన గులాబీరంగు పురుగులు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని పత్తి పంటకు ఆశించాయని తెలిపారు. జిల్లాలో గులాబీరంగు పురుగుపై ముందస్తు ప్రణాళిక చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దీనికి పత్తి పంటలో లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. చింతకాని మండలంలోని ఐదుగురు ఏఈఓల పరిధిలోని ఐగురు ఆదర్శ రైతులను ఎంపిక చేసి వారి పత్తి పంటలో లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

బండి తిరపయ్య పత్తి పంటలో లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర ఏడీఏ వేల్పుల బాబురావు, మండల ఏఓ కాసర అనిల్‌కుమార్, ఏఈఓ రాము, రైతులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు



మన కొత్తగూడెం

సాక్షి 5

భద్రాద్రి కొత్తగూడెం

Coal City

Sunday Special

హలో సాక్షి..

కొత్తగూడెం అర్బన్ 9949702944, కొత్తగూడెం రూరల్ 7032022883, కొత్తగూడెం టౌన్ 8008091951,
కొత్తగూడెం క్రైం 9177437663, రుద్రంపూర్ 9866929851, చుంచుపల్లి 9010302330,
పాల్వంచ 9885250231, పాల్వంచ రూరల్ 9908224897

ఆదివారం I ఆగస్టు 27 I 2017

Public Demand

డ్రెయినేజీని నిర్మించాలి



డ్రెయినేజీ వ్యవస్థ లేక వర్షం పడితే నీరు ఇళ్లలోకి వచ్చి చేరుతోంది. అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా వారు పట్టించుకోవడం లేదు. వర్షం వచ్చిన ప్రతీసారి ఇంట్లో పనులన్నీ మానుకుని నీటిని బయటకు పంపాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లా కేంద్రం అయినా పట్టణ ప్రజల కష్టాలు తీరడం లేదు.

–ఎ.పద్మారెడ్డి, 6వ వార్డు, గంగబిషన్ బస్తీ

రహదారి సౌకర్యం కల్పించాలి



సెవెన్‌హిల్స్ సెంటర్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహం నుంచి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వరకు రోడ్డు సక్రమంగా లేకపోవడం వల్ల అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏరియా ఆస్పత్రి, సింగరేణి ప్రధానాస్పత్రికి రోగులను తీసుకువచ్చే సమయంలో 108తో సహా అంబులెన్స్‌లు, ఇతర వాహనాలకు ఆలస్యమవుతోంది. వెంటనే రోడ్డును నిర్మించాలి.

–చిట్టిమళ్ల చంద్రశేఖర్, కూలీలైన్

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి




మున్సిపాలిటీ అధికారులు పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టడంలేదు. దీంతో ఎక్కడపడితే అక్కడ మురికిగుంతలు ఏర్పడ్డాయి. వాటిని పందులు ఆవాసాలుగా మార్చుకోవడంతో ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారు. వెంటనే పందులను ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి.


–పుల్లా ఆంజనేయులు, రామవరం

చరిత్ర

చుంచుపల్లి: పురాతన సంస్కృతికి.. శిల్ప సంపదకు.. బౌద్ధుల నైపుణ్య సృష్టికి ఆనవాళ్లు.. కొత్తగూడెంలోని కారుకొండ గుట్టలు.. పదో శతాబ్దంలో బౌద్ధ మత ప్రచారం కోసం భారత పర్యటనలో భాగంగా కొత్తగూడెంలోని కారుకొండకు వచ్చిన టిబెట్ బౌద్ధ భిక్షువులు ఇక్కడ ధ్యానం చేసుకునేందుకు వీలుగా కొన్ని గుహలను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడే అపురూప కళాఖండాలను తీర్చిదిద్దారు. కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వం వీటిని పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. అయితే తర్వాత గుర్తించిన సర్కార్ వీటి వ్యవహారాలను పురావస్తుశాఖకు అప్పగించింది.



బౌద్ధులు నివాసం ఉన్న గుహలు



చెక్కు చెదరని బౌద్ధుల శిల్పకళ



కారుకొండ గుట్టలు

సెల్ఫీ

పాల్వంచరూరల్: పాల్వంచ మండలంలోని కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించేందుకు వచ్చిన పర్యాటకులు అక్కడి జంతువుల ప్రతిమల వద్ద ఇలా ఆసక్తిగా సెల్ఫీలు దిగారు.



హోండా సిటీ



కొత్త కారు

కారు: సిటీ వీహెచ్ఎంటీ–2017

ధర

రూ. 8.60లక్షలు – 13.75లక్షలు

హోండా కంపెనీ తన కార్ల వాహన శ్రేణిలో కొత్త మోడల్ సిటీ వీహెచ్ఎంటీని ఇటీవల జిల్లా మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. లక్ష్మీదేవిపల్లిలోని గ్రీన్‌హోండా షోరూంలో ఈ వాహనం అందుబాటులోకి వచ్చింది. డీజిల్ వెహికిల్ లీటర్‌కు 26కిలోమీటర్లు, పెట్రోల్ వెహికిల్ లీటర్‌కు 18 కిలోమీటర్లు, సన్‌రూఫ్, పుష్‌బ్యాక్ బటన్, క్రూస్ కంట్రోల్, 6 ఎయిర్‌బ్యాగ్స్, షార్క్‌సిన్ యాంటీనా దీని ప్రత్యేకతలు..

వార్డు సమస్యలు.. కౌన్సిలర్ వాయిస్

7వ వార్డు

కొత్తగూడెం అర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. అక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన ప్రయోజనం ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూడు సంవత్సరాల కాలంలో వార్డుకు ఒకే ఒక రోడ్డు మంజూరు అయిందని వాపోతున్నారు.

- వార్డులో 500 ఇళ్లు ఉండగా.. 3 వేల మంది జనభా ఉన్నారు.
- వారపు సంత ఇళ్లకు దగ్గరగా ఉండట వల్ల ప్రతి ఆదివారం పందితోపాటు ఇతర జంతువుల మాంసం ఇళ్ల ముందే కోస్తుంటారు.దీంతో స్థానికులకు దుర్వాసన వెదజల్లుతోంది.
- వార్డులో డ్రెయినేజీలు లేకపోవడం వల్ల ఇళ్ల ముందే మురికి నీరు నిలుస్తోంది.
- వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో ప్రజలు భయ పడుతున్నారు.



అధికారులు స్పందించడం లేదు



సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. వార్డులో ఏర్పడుతున్న చెత్తాచెదారాన్ని తొలగించాలని ఫిర్యాదు చేస్తే సిబ్బంది నెల తరువాత వార్డుకు వస్తున్నారు.

–మారపాక సక్కుబాయి, కౌన్సిలర్

రామయ్యకు తులసి దళార్చన

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి శనివారం స్వర్ణ తులసి దళాలతో అర్చకులు ఘనంగా నిర్వహించారు. గర్భగుడిలోని మూల మూర్తుల వద ఒకొక్క బంగారు తులసి దళాన్ని స్వామి వారి పాదాల చెంత ఉంచి పూజ చేశారు. భక్తులను కూడా భాగస్వాములను చేశారు.


సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

నిత్యకల్యాణ వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారి కి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారుజమున 4.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలుచేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజల అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో ఆశీనులను చేశారు. స్వామి వారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు స్వామి ప్రసాదాలు అందించారు.

రామాలయంలో సింగరేణి కొత్తగూడెం జీఎం

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శనివారం సింగరేణి కొత్తగూడెం జనరల్ మేనేజర్(జీఎం) రమణ మూర్తి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశా రు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి కూడా స్వామి వారిని దర్శించుకున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ములకలపల్లి(అశ్వారావుపేట): ఆటోలో అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్‌అధికారులు శనివారం పట్టుకున్నారు. సివిల్ సప్లయ్‌డీటీ భగవాన్ రెడ్డి తెలిపిన వివరాలు...
పాల్వంచ నుంచి చింతలపూడికి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ములకలపల్లి శివారులో పట్టుకున్నారు. స్థానిక జీసీసీకి తరలించారు. రవాణాదారులపై కేసు నమోదు చేశారు. డీటీ వెంట అశ్వారావుపేట, భద్రాచలం డీటీలు ప్రసాద్, కిషోర్, హెడ్ కానిస్టేబుల్ పుల్లారావు తదితరులు ఉన్నారు.

కిష్టారంలో ఐదు క్వింటాళ్లు..

సత్తుపల్లి: జూలూరుపాడు నుంచి జంగారెడ్డిగూడెం వైపు ఆటోలో తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో శనివారం సత్తుపల్లి పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నారు. రవాణాదారులైన గడిపల్లి ఆదినారాయణ, ఓర్సు కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. సత్తుపల్లి పట్టణ సీఐ ఎం.వెంకటనర్సయ్య, ఎస్సై జె.వసంతకుమార్ పాల్గొన్నారు.

పురుగు మందు తాగి ఆత్మహత్య

జూలూరుపాడు(వైరా): ఓ వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌ఐ ఇళ్ల రాజేష్ తెలిపిన వివరాలు... భేతాళపాడు పంచాయతీ పీక్లాతండాకు చెందిన బానోతు లచ్యా(35), అదే గ్రామంలోని బెల్ట్ షాపు నిర్వాహకుడు గుగులోతు శంకర్ వద్ద మద్యం తాగేందుకు రూ.3500 అప్పు చేశాడు. మద్యం తాగేందుకు ఈ నెల 23న రాత్రి ఆ షాపు వద్దకు లచ్యా వెళ్లాడు. పాత బాకీ తీరిస్తేనే మళ్లీ అప్పు పెడతామని శంకర్, ఆయన భార్య పార్వతి చెప్పారు. బాకీ తీర్చేంతవరకు తమ వద్దనే ఉంచుకుంటామంటూ అతడి ద్విచక్ర వాహనాన్ని లాక్కుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 24న లచ్యా, తన ఇంట్లోనే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి తండ్రి లోక్యా ఫిర్యాదుతో బెల్ట్ షాపు వ్యాపారి శంకర్, అతని భార్య పార్వతిపై ఎస్‌ఐ కేసు నమోదు చేశారు.

చెట్టును ఢీకొన్న కారు

అశ్వారావుపేటరూరల్: శనివారం ఉదయం అతి వేగంగా వెళుతున్న ఓ కారు.. మూలమలుపు వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొంది. త్రుటిలో ముప్పు తప్పింది. విజయవాడకు చెందిన యడ్లపల్లి కొండలరావు–విజయ దంపతులు, మరో వ్యక్తి (శివాజీ) కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి కారులో వస్తున్నారు. అశ్వారావుపేట మండలం ఆసుపాక–నందిపాడు మధ్యలోని మూలమలుపు వద్ద వీరు కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్లలోకి దూసుకెళ్లింది. బెలూన్ తెరుచుకోవడంతో డ్రైవర్ సహా ఆ ముగ్గురూ క్షేమంగా బయటపడ్డారు. గాజు పెంకులు గుచ్చుకోవడంతో స్వల్ప గాయాలయ్యాయి.

అదుపుతప్పిన లారీ..

శనివారం తెల్లవారుజామునే ఓ లారీ కూడా ఇలాగే అదుపుతప్పింది. మణుగురు నుంచి కాకినాడకు వెళ్తున్న లారీ, అశ్వారావుపేట మండలంలోని గాడ్రాల స్టేజీ సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న లోయలోకి దూసుకెళ్లి, చెట్ల మధ్యలో ఇరుక్కుపోయింది. లారీ డ్రైవర్, క్లీనర్ క్షేమంగా ఉన్నారు. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగానే ఇది అదుపుతప్పిందని సమాచారం.

సాక్షి సండే క్లాసిఫైడ్స్





SPOKEN ENGLISH

■ **Teaching English through Theatre** art techniques @ Medha language theatre, Near NTR Statue, Bypass Road, Cell: 96182 98908, 08742 - 298989. [M-851938]

HOME TUTION

■ **Venu Home tutions 1st to Inter** all subjects EMCET, IIT, JEE, Spoken English, Polytechnic, Welcome to tutors. 9581090860, 9059397379. [M-855907]

EDUCATION

■ **మదీన & నవభారత్ హిందీ పండిట్** కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note : మధ్యవర్తులను నమ్మవద్దు. కరస్పాండెంట్ - 88855 05185, ప్రిన్సిపల్ - 96426 57140, [L-598016]

ONE SITTING

■ **Inter/Degree one sitting direct** 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.ed/P.hd. Cont: 9966028640 [HA-529]



PLOT FOR SALE

■ ఖమ్మం వరంగల్ క్రాస్‌రోడ్ వరంగల్ పోయే రోడ్డు నందు ట్రాక్టర్ షోరూమ్ ప్రక్కన మెయిన్ రోడ్డుకు, పడమర ఫేస్ / దక్షిణం ఫేస్ కలిగినది. 440 గజాల స్థలం అమ్మబడును. 9985373299. [M-597751]

■ ఖమ్మం పట్టణంలో దానవాయిగూడెం పార్కు వెనుక రోడ్, రెయిన్‌బో నగర్‌లో 11వ నంబర్ ప్లాటు తూర్పు దిక్కున రోడ్డుకు అమ్మకంనకు కలదు. సెల్: 9492115796 [W-596616]

■ హైదరాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ.లకే HMDAలో ప్లాట్స్ కలవు. 22 లక్షలకే 2BHKహౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. Ph: 9642151387. [HA-1592]

■ గోల్డెన్ ఆఫర్: 18వేల రూపాయలకు 100 చ॥గ॥ ప్లాటు పొందే అవకాశం. 5లక్షల 10వేల రూపాయలకు ఇండిపెండెంట్ హౌజెస్ (షరతులు వర్తిస్తాయి). ఎండి.అజారుద్దీన్, మాజ్ కన్‌స్ట్రక్షన్స్, ఇండో ఇంగ్లీష్ హైస్కూల్, ఖిల్లాగేట్ దగ్గర, ఖమ్మం. 9440160486. [M-855946]

TO-LET

■ ఖమ్మం వీడీవోస్ కాలనీ ACB ఆఫీస్ ప్రక్కన 2 పోర్షన్స్ ఆఫీస్‌లకు, చిట్‌ఫండ్స్‌కు, ఇనిస్టిట్యూట్ లకు, ఇన్సూరెన్స్ కంపెనీలకు అన్ని సౌకర్యము లతో అద్దెకు ఇవ్వబడును. 9440987434, 9440450314. [M-855941]

HOUSE FOR SALE

■ ఖమ్మం బస్టాండ్ 1 కిలోమీటరు దూరం వెంకటేశ్వరనగర్ నందు 4గదుల ఇల్లు 87 గజాలు 10 లక్షలకే అమ్మబడును (నోబ్రోకర్స్). సెల్: 9618170959. [M-855944]

■ ఖమ్మం శ్రీసిటి గేటెడ్ కమ్యూనిటీ నందు 15 లక్షల నుండి అపార్ట్‌మెంట్, 21లక్షల నుండి ఇండిపెండెంట్ హౌజెస్, ఓపెన్‌ప్లాట్స్ కలవు. 90% బ్యాంక్‌లోన్. రెడీటూ ఆక్యుపై. 9966188886. [M-855949]

FLAT FOR SALE

■ ఖమ్మం, ముస్తఫానగర్, బోనకల్ రోడ్డుకు అతి సమీపంలో తూర్పు ఫేసింగ్ మూడువైపులా వెంటిలేషన్‌తో 912 SFT, 2BHK అపార్ట్‌మెంట్‌లు అమ్మకానికి కలవు. రూ.18 లక్షల నుండి ప్రారంభం. 9494863853. [M-855885]

LEASE / RENT

■ పెట్రోల్ బంక్‌లకై మెయిన్‌రోడ్ స్థలం / లీజు / అమ్మకానికి కలదు. కావాల్సిన వారు సంప్రదించండి: మరియు మేనేజర్లు కావలెను. ఖమ్మం. 9885141117. [M-855947]



MARRIAGE SERVICES

■ **Kalyana'z మ్యారేజ్‌బ్యూరో** ఈవెంట్ మేనేజర్. అన్ని కులముల వారికి మొదటి, రెండవ సంబంధములు కుదర్చబడును. అన్ని పార్టీలకు, ఫంక్షన్‌లకు ఈవెంట్ ఆర్గనైజ్ చేయబడును. 9966212571. [M-597753]

వధువు కావలెను.

■ కులం పట్టింపులేదు. వయస్సు 45 సం॥ వరుడికి తోడు కావలెను. నోబ్రోకర్స్. ఫోన్ : 96769 82230 [R-840485]

PACKERS & MOVERS

■ మీరు ఇల్లు మారుతున్నారా! అయితే మేమున్నాం. గాయత్రి ప్యాకర్స్ & మూవర్స్, ఖమ్మం (ALL OVER INDIA). 9247881187, 9393769347. [M-855693]

సూరత్ సిల్క్స్

■ సూరత్ శారీస్, మీనా కాటన్, బనారస్ శారీస్, డ్రస్ మెటీరియల్స్, నైటీలు, బ్లౌజులు, లైనింగ్, లెగ్గిన్స్, టాప్స్ హోల్‌సేల్ వ్యాపారం. అజీజ్ స్ట్రీట్, ఖమ్మం. 9542737379. [M-855879]

FAMILY CARE

■ ఎవరికీ చెప్పుకోలేక, ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో అర్థం కాని వ్యక్తిగత, కుటుంబ, భార్యాభర్తల మనస్పర్థలు, వేధింపులు, ఆందోళనలు, పోలీస్, కోర్టు విషయాలలో కుటుంబ మరియు న్యాయసలహాలకై- ఖమ్మం. 8374734507. [M-855863]

యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారధం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

BUSINESS OFFER

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-172]

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్: తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-617313]

■ రూ.3500/-తో ప్రొడక్ట్స్ తీసుకొని బిజినెస్ చేస్తూ 8500/- పైన సంపాదించుకునే అవకాశం. ప్రతివారం ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ 9959974159, 9966338626 [W-596605]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ కందిపప్పు ఉడికించనవసరం లేదు, చింతపండు పులుసు పోయనవసరం లేదు. కారం, ఉప్పు, సాంబార్ మసాలా అవసరం లేదు. కూరగాయలను సాంబార్ మిక్స్ నీటిలో కలిపి 5-10ని॥ మరిగించి తాలింపు వేయవలెను. తెలంగాణ 10 జిల్లాలకు ఇన్వెస్టర్స్, డీలర్స్ కావలెను. 9700937979. [W-596614]

COMPUTERS



న్యూమరాలజీ

■ మనిషి జీవితంలో ఎంత సంపాదించినా అది గొప్ప పేరు కోసమే..! కానీ ఆ పేరు సరిగా లేకపోతే జీవితంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి ఉంటుంది. న్యూమరాలజీ ద్వారా మీ యొక్క పేరు కరెక్షన్ చేసుకుని అదృష్టరత్నం, రంగులు, పరిహారాలు తెలుసుకొని జీవితంలో గొప్ప పేరు ప్రఖ్యాతులను పొందండి ఫీజు: 1000 రూపాయలు. ఖమ్మం. 9966212571. [M-855948]

ఆయుర్వేదము

■ జుట్టురాలుట, చుండ్రు, నొప్పులు, వాపులు, పైల్స్, చర్మ, వాత సంబంధ వ్యాధులు, మూర్ఛ, స్త్రీ పురుష వ్యాధులు, ఉన్మాదం మొ॥ ఎక్కడా తగ్గని వ్యాధులకు, మూలికా, నాటు వైద్యంకై సంప్ర ✆ 99636 67848 [B-609457]

OLDAGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

సాక్షి ద్వారా మీ చిన్నారి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేయండి
కేవలం
రూ. 500/-
మాత్రమే



■ ప్రముఖ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేయుటకు 300మంది యువతీ యువకులు కావలెను. జీతం: 15-25వేలు (ఇది కన్సల్టెన్సీ కాదు).ఖమ్మం. 9849990541. [M-597752]

■ **Wanted Data entry operator.** only 1-2 years experienced. age : below 25 years. Kmm locals should apply. Qly. : Degree / ITI / Inter (Voc) with computer knowledge. 9704111931. [M-855895]

■ **HELPERS with SSC / INTER / ITI /** DIPLOMA. Contact: Sri. Chakradhar Engg.Pvt.Ltd. Beside APSEB Sub-station. Prakash Nagar, Khammam. 9542970088. [M-855934]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం, విజయవాడలో వృద్ధులు, మంచాన వున్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/మగ వారు కావలెను. మంచి జీతం + భోజనం. ✆ 95420 47788, 96032 03355 [B-560]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు కొత్తగూడెంలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్, కొత్తగూడెం ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-592]

WANTED TEACHERS

■ **Wanted Tutor's (6pm. to 9 pm.)** Maths & Physical Science for 9th to X class sylabus. లుంబిని హైస్కూల్, ముస్తఫానగర్, ఖమ్మం. 9154402327. [M-855851]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
సాక్షి క్లాసిఫైడ్స్
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
నాలుగు లైన్లకు రూ.: 220/- (Black & White)
అదనపు లైనుకు రూ.: 60/- మాత్రమే
వివరాలకు :
ఖమ్మం : 9010051880
9010299957
9705444182

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

● రాజస్థాన్ నుంచి 300, మనవాళ్లు 900 మంది
● వీరందరికీ విఘ్నేశ్వరుడి ప్రతిమల తయారీనే బతుకుదెరువు


విగ్రహాలు తయారు చేస్తున్న కళాకారులు



వినాయకూడు

లంబో'ధర'తోనే వందలాది మందికి ఉపాధి

భక్తి..భుక్తి..కళ్లముందు కనిపించే వినాయక ప్రతిమ వెనుక ఏడాది శ్రమ దాగుంది. భక్తితో మనం కొలుస్తుంటే..భుక్తి కోసం విగ్రహాల తయారీకి వందలాది మంది చెమటోడ్చేవారున్నారు. రాజస్థాన్ నుంచి వచ్చి..రోడ్ల పక్కన గుడారాలు వేసుకొని, పిల్లలు, పెద్దలు గణపతుల తయారీలో నిమగ్నమై బతుకుబండి సాగిస్తున్నారు. వానలు, వరదలు, ఆర్థిక కష్టాలు వంటి విఘ్నాలను అధిగమించి..ఉపాధి పొందుతున్నారు. వారి ఇక్కట్లు..లాభాలు, ఆనందాలు, అనుబంధాలు..అంతా లంబో'ధర' దయపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో..దేవుడిని చేస్తున్న మనుషులపై కథనం.

ఖమ్మంకల్చరల్:

వినాయక చవితి వేడుకలకు ఎనిమిది నెలలకు ముందుగానే అంటే జనవరి, ఫిబ్రవరి మాసాల్లోనే రాజస్థాన్‌కు చెందిన మూడు వందలకుపైగా కుటుంబాలు ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలకు చేరుకుంటున్నాయి. రెండు, మూడు కుటుంబాలు కలిసి ఓ బృందంగా ఏర్పడి రెండు జిల్లాల్లోని పది నియోజకవర్గాల్లో..వేర్వేరు ప్రాంతాల్లో రోడ్ల పక్కన నివాసాలను ఏర్పరుచుకుని గణపతి విగ్రహాల తయారీ చేపడుతున్నాయి. గతంలో కంటే తయారీ తగ్గింది. అప్పుడు ఒక్కో బృందం 400 నుంచి 500 విగ్రహాలను రూపొందించేవి. ఇప్పుడు 300 విగ్రహాలతోనే సరిపెడుతున్నారు. వర్షాభావ పరిస్థితులు ఎక్కువ ప్రభావం చూపుతాయి. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)తో తయారీ సామగ్రి ధరలు పెరిగాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) వినియోగంతో నిమజ్జనం తర్వాత నీరు కలుషితం అవుతుండడంతో..వీటి వినియోగం తగ్గుతోంది. పోలీసు, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థలు ఇవి వాడొద్దని చైతన్య పరుస్తుండటంతో గిరాకీ పడిపోతోంది. జలం కలుషితం కాకుండా..మట్టి విగ్రహాల తయారీకి అంతా మద్దతుగా నిలవాలి కాబట్టి..వీరు కూడా మట్టితో విగ్రహాల తయారీని అలవర్చుకుంటే..మరింత మద్దతు లభించనుంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వినాయక విగ్రహాలను తెచ్చి ఇక్కడ..ఏర్పాటు చేసి కొందరు విక్రయిస్తున్నారు.


బుధవారం అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణపతులు


వినాయకుడి అచ్చు

20 ఏళ్లుగా ఇదే పని..

మేము 20 ఏళ్లుగా ఖమ్మంలో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నాం. మాకు ఈ పనొక్కటే తెలుసు. ఐదేళ్ల కిత్రం వరకు లాభాలు బాగానే ఉండేవి. ఇప్పుడు అమ్మకాలు తగ్గాయి. చేసిన పనికి నష్టం రాకుండా ఉంటే చాలనుకుంటున్నాం.

–హీరారాం, రాజస్థాన్

జనవరి నుంచే పని..

రాజస్థాన్ వారు జనవరి నుంచే పని మొదలెడతారు. నేను వారి వద్ద కూలి పనులకు వెళ్తున్నా. రోజుకు రూ.500 ఇస్తున్నారు. సెప్టెంబర్ వరకు పని జరుగుతది. ఆ తర్వాత సుతారి పనికి పోతా. రాజస్థాన్ వాళ్లు చాలా కష్టపడుతున్నారు.

–వాసు, ఖమ్మం


బుధవారం తుది మెరుగులు దిద్దుతున్న ఆర్టిస్టులు


మధిర: సేద తీరుతున్న బాలుడు


గుడారాల్లోనే వంట.. బతుకు పంట



సాయిగణేశ్, శ్రీవైష్ణవి, ఖమ్మం



మట్టి ప్రతిమతో పూజారి తనుష్, ఖమ్మం



అశ్రిత శేషారత్నం, సత్తుపల్లి



మట్టి గణపతితో బాలుడు, బోదులబండ



ప్రియహాసిని, మనోహర్, ఖమ్మం



కళ్యాణి, జంపన్న, సురేందర్, పవన్ కొత్తతండా, మాధారం



మట్టి వినాయకుడి ప్రతిమ వద్ద పూజలు చేస్తున్న బాలిక



మట్టి గణపతితో విద్యార్థులు



సాయి నితిన్‌రెడ్డి, ఖమ్మం



చుంచు అమర్‌నాథ్, హార్వెస్ట్ స్కూల్, ఖమ్మం



ఉజ్వల్ సాయి రాహుల్, ఖమ్మం

మట్టి గణ

పర్యావర

గుండాల : తయారు చేసిన మట్టి విగ్రహాలతో వి. శ్రియ, చిన్నారులు

ఖమ్మంలో పూజలో నిమగ్నమైన బాలుడు












'ఎకో' వినాయకుడి విగ్రహాలతో చిన్నారులు

సాక్షి
ఆదివారం | ఆగస్టు |
27 | 2017
8&9
weekend



ఊటుకూరు వెంకట మనోజ్ఞ సంశ్రిత, 7వ తరగతి, ఖమ్మం





సాయి చంద్రహాస్, ఖమ్మం

ణపయ్య..

ణ హితమయ్యా..

వీధి వీధినా, ఇంటింటా బొజ్జ గణపయ్య కొలువుదీరాడు. రెండు రోజులుగా పూజలందుకుంటున్నాడు. కానీ మా వినాయకుడు.. పర్యావరణ హితుడు అంటున్నారు చిన్నారులు. నిజమే. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీ వీధిలో పోటాపోటీగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. రంగురంగుల ప్రతిమలను కొలువుదీర్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలు విరివిగా వినియోగించిన విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించారు. కొందరు మాత్రం పర్యావరణ హితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజిస్తున్నారు. ఇందులో పెద్దలకంటే పిల్లలే ముందున్నారు. భక్తుల్లో పర్యావరణ స్పృహ గతం కంటే పెరిగినా ఇంకా చైతన్యం రావాలని పలువురు పేర్కొంటున్నారు. మట్టి విగ్రహాల ప్రతిష్ఠను ప్రోత్సహించేందుకు 'సాక్షి' గణపయ్య చిత్రాలను ఆహ్వానించగా.. వెల్లువలా వచ్చాయి. వాటిలో కొన్ని మీకోసం..




మట్టి గణపతితో బచ్చోడు జెడ్పీఎస్ఎస్ 7వ తరగతి విద్యార్థులు, ఖమ్మం





పి.విష్ణు, 7వ తరగతి, ఖమ్మం





సత్తుపల్లిలో అమ్మకాలకు సిద్ధంగా ఉన్న గణనాథ విగ్రహాలు



ఓ బొజ్జ గణపయ్యా.. మా పొట్ట నింపయ్యా..

గారీ తనయపై జీఎస్టీ ప్రభావం

సత్తుపల్లిటౌన్: వినాయక విగ్రహాల తయారీ, విక్రయాల ద్వారా ఉపాధి పొందుతున్న రాజస్థానీయులు.. ఈసారి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం తమపై పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాల ధరలు భారీగా పెరగడంతో పెట్టుబడి ఖర్చులు అధికమయ్యాయని అంటున్నారు. గత 17 ఏళ్లుగా సత్తుపల్లి పోలీస్‌స్టేషన్ ఎదురుగా గుడారాలు వేసుకొని విగ్రహాల తయారీపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. సుమారు 40రకాల డిజైన్లలో దాదాపు 400లకు పైగా విగ్రహాలను తయారు చేశారు. ఏడాదికష్టం.. విగ్రహాలు అమ్ముడుపోతేనే రాబడి వస్తుందని చెబుతున్నారు. వాటర్‌బేస్డ్ రంగులు, కడీ(రాజస్థాన్)మట్టి, కొబ్బరి పీచు, ముడి సరుకులపై జీఎస్టీ ప్రభావం పడుతోంది.



విగ్రహాలు మిగిలితే కష్టాలే..

విగ్రహాల అచ్చులు, రంగులు, పౌడర్, పీచు, రవాణా ఖర్చులు భారీగా పెరిగాయి. విగ్రహాలు మిగిలితే.. మేం చాలా నష్టపోతాం.

– పూజాబాటియా, రాజస్థాన్



17 సంవత్సరాలుగా..

విగ్రహాల తయారీ కోసం పొద్దటి నుంచి రాత్రి 10 గంటల వరకు పని చేస్తుంటాం. చిన్నప్పటి నుంచి ఇదే వృత్తి. అంతా దేవుడి దయే.

– ఆకాష్‌బాటియా, రాజస్థాన్

బికనీర్ నుంచి మధిరకు..



మధిరలో ముస్తాబవుతున్న విగ్రహాలు, (ఇన్‌సెట్) విగ్రహాల తయారీదారులు

మధిర: రాజస్థాన్ బికనీర్ నుంచి వచ్చిన కొందరు మధిర, ఎర్రుపాలెం పరిసర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను తయారుచేస్తూ.. ఉపాధి పొందుతున్నారు. మధిర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు ఎదురుగా, వైరారోడ్డులో స్వర్ణ రెస్టారెంట్‌కు ఎదురుగా, కేజేఆర్ కాంప్లెక్స్ తదితర చోట్ల విగ్రహాలను తయారుచేసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. గతంలో 600 విగ్రహాల వరకు విక్రయించేవారమని, ఈసారి 400 విగ్రహాలు కూడా అమ్ముడుపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓం, మహారాజ, పుష్పం, పీఠం, ఏనుగు, ఆవు, ఎలుక, సింహం, నెమలి, రాధాకృష్ణులు, నందీశ్వరుడు, పార్వతీ పరమేశ్వరులతో కలిగిన బొజ్జగణపయ్య విగ్రహాలను తయారుచేస్తున్నారు.



పోటీ పెరిగింది..

గత 18 ఏళ్లుగా మధిర ప్రాంతంలో వినాయక విగ్రహాలను తయారుచేసి విక్రయిస్తున్నాం. కాలుష్య సమస్య పెద్దగా లేకుండా, ప్రజలకు హాని జరగకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఎంతో శ్రద్ధతో బొమ్మలను తయారు చేస్తున్నాం. పోటీ కూడా బాగా పెరగడంతో.. గిరాకీ తగ్గుతోంది.

–కృష్ణ, బొమ్మల తయారీదారుడు, మధిర

ఆదిదేవా..మమ్మాదుకోవా..

లక్షల అప్పుతో తయారీ చేస్తున్న వైనం



నేలకొండపల్లిలో బుధవారం అమ్మకానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు, (ఇన్‌సెట్) ఇందులోనే వీరి నివాసం

నేలకొండపల్లి: ఆదిదేవుడైన వినాయకుడి విగ్రహాల తయారీని నమ్ముకున్న రాజస్థాన్‌కు చెందిన ఓ కుటుంబం అనేక సంవత్సరాలుగా నేలకొండపల్లిలో బతుకుతోంది. రాజస్థాన్‌కు చెందిన రమేష్ రాథోడ్ పదేళ్ల క్రితం 12 మంది కుటుంబ సభ్యులతో నేలకొండపల్లికి వచ్చి..షెడ్‌ను ఏర్పాటు చేసుకొని తయారీ నిర్వహిస్తున్నాడు. ఏడాదికి స్థలానికి రూ.50వేలు అద్దె, షెడ్‌కు రూ.1.50లక్షలు వెచ్చించాడు. ఒక లారీ ముడిసరుకుకు రూ.4లక్షలు ఖర్చు వస్తుందని, ప్రతి సీజన్‌లో నాలుగు లారీల సరుకును తెస్తామని తెలిపాడు. ఈ ఏడాది 450 విగ్రహాలు తయారు చేయగా.. బుధవారం వరకు 70 విగ్రహాల ఆర్డర్ పూర్తయింది. రోజూ 10 మంది కూలీలు పనిచేస్తారని, ఒక్కొక్కరికీ రూ.500, భోజనం పెడతామని, గతంలోకంటే బేరాలు తగ్గాయని చెప్పాడు. ఈసారి వర్షాలు లేక, చెరువులు నిండక బేరంపై ప్రభావం పడుతుందని భయపడుతున్నామని తెలిపాడు.





పదేళ్లుగా ఇక్కడే..


రాజస్థాన్ నుంచి ఇక్కడికి వచ్చి.. పదేళ్లుగా విగ్రహాలను రూపొందిస్తున్నాం. నాన్నకు తోడుగా మేము 10 మంది సహకరిస్తున్నాం. ఇప్పటివరకు రూ.30లక్షలు అప్పులయ్యాయి.

– రాథోడ్ ప్రకాశ్, విగ్రహాల తయారీదారుడు

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి






దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది





వెండితెర



తెలుగు:

నేనే రాజు నేనే మంత్రి: మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), **ఆనందో్బ్రహ్మ:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **ఫిదా:** దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), **ఫిదా:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **జయ జానకి నాయక:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **శమం తకమణి:** వేణుగోపాల్ (పాల్వంచ), **దండుపాల్యం-2:** శాంతి, (పాల్వంచ), **లై:** పరమేశ్వరి (కొత్తగూడెం)

మున్సిపల్ సమాచారం

కొత్తగూడెం అర్బన్ : మున్సిపల్ కమిషనర్ సైపుల్లా అహ్మద్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

కొత్తగూడెం రైతుబజార్

కూరగాయలు		కిలో ధర(రూ.)
టమాట	–	40
పచ్చిమిర్చి	–	50
వంకాయ	–	25
బెండకాయ	–	40
చిక్కుడు	–	40
ఆలుగడ్డ	–	25
దొండకాయ	–	30
గోరుచిక్కుడు	–	40
బీరకాయ	–	40
కాకరకాయ	–	40
ఉల్లిగడ్డ	–	20
సొరకాయ	–	20
చామగడ్డ	–	40
దోసకాయ	–	35

–కొత్తగూడెం అర్బన్



పాల్వంచ: పూజలో పాల్గొన్న ఎడవల్లి కృష్ణ



జూలూరుపాడు: పాపకొల్లులో..



కొత్తగూడెంటౌన్: 32వ వార్డు సభ్యులు ప్రతిష్ఠించిన 14 అడుగుల మట్టి వినాయక విగ్రహం



పాల్వంచ: మాజీ మంత్రి వనమా పూజలు



సుజాతనగర్: పాత అంజనాపురంలో..



కొత్తగూడెంక్రైం: పూజలు చేస్తున్న ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝూ



సింగరేణి: రుద్రంపూర్‌లో పూజలో పాల్గొన్న జెడ్పీచైర్‌పర్సన్ గడిపెల్లి కవిత

కొలువుదీరిన గణనాథులు

కొత్తగూడెం, పాల్వంచ, జూలూరుపాడులో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా గణనాథులను ప్రతిష్ఠించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండపాలను పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, అధికారులు సందర్శించి.. గణపతిని దర్శించుకున్నారు. – కొత్తగూడెంటౌన్/కొత్తగూడెంక్రైం/జూలూరుపాడు/పాల్వంచ/సుజాతనగర్/సింగరేణి

ఐఎన్‌టీయూసీని గెలిపించాలి

పాల్వంచ: విద్యుత్ సంస్థల్లో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఎ.జలీల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఐఎన్‌టీయుసీ(327) కార్యాలయంలో జరిగిన సమావేశంలో జలీల్ మాట్లాడారు. అనంతరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా నియామకమైన బి.బాలునాయక్, శనగ రాంచందర్ రావు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

సీపీఐ కౌన్సిలర్ల ధర్నా

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీలో స్తంభించిన పాలనపై సీపీఐ కౌన్సిలర్లు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీపై పట్టణ కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 45 రోజులుగా మరుగుదొడ్లు, ఓడీఎఫ్ పేరుతో మున్సిపల్ అధికారులు ప్రజలకు అందుబాటులో లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తున్నరని విమర్శించారు.

మొద్దులగూడెంలో డెంగీ కేసు నమోదు

జూలూరుపాడు: మండలంలోని అనంతారం గ్రామ పంచాయతీ మొద్దులగూడెం గ్రామానికి చెందిన గుంపెన రామస్వామి అనే వ్యక్తి డెంగీతో బాధపడుతున్నట్లు స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎస్.గీత తెలిపారు. శనివారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ఎస్.గీత వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పర్యవేక్షణాధికారి కె.రమేష్ సందర్శించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ గీత మాట్లాడారు.

కవాతును ప్రారంభించిన డీఎస్పీ

కొత్తగూడెంక్రైం: కొత్తగూడెం సబ్‌డివిజన్‌లో కొత్తగా వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్లు, సివిల్ పోలీసులు డీఎస్పీ సురేందర్‌రావు ఆధ్వర్యంలో శనివారం కవాతు నిర్వహించారు. చుంచుపల్లి మండల పోలీస్ స్టేషన్ నుంచి సుమారు 200 మంది సిబ్బందితో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ వరకు కవాతు కొనసాగింది. టీఎస్‌ఎస్‌పీ డీఎస్పీ రవి, ఆర్‌ఐ చంద్రన్న, త్రీటౌన్, టూటౌన్, వన్‌టౌన్ సీఐలు షుకూర్, శ్రీనివాస్, అజయ్, రవీందర్, ఎస్సైలు వరుణ్‌ప్రసాద్, శ్రీధర్, పాల్గొన్నారు.

'షరియత్' ముస్లింల ప్రాథమిక హక్కు

పాల్వంచ: షరియత్ చట్టం ముస్లిలం ప్రాథమిక హక్కని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు హమీద్ మహ్మద్‌ఖాన్ అన్నారు. శనివారం పాల్వంచ పట్టణ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. షేక్ అబ్దుల్ బాసత్, ముర్తుజా అలీ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కాకుండా బీజేపీ కుట్ర

కొత్తగూడెంఅర్బన్: ఎస్సీ వర్గాకరణ కాకుండా బీజేపీ కుట్రలు పన్నుతోందని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ అన్నారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నిరుద్యోగుల సదస్సుకు తరలిరండి

సూపర్‌బజార్ (కొత్తగూడెం): లక్ష ఉద్యోగాల సాధన కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టే రిలే నిరాహారదీక్షలను, నిరుద్యోగ సదస్సును జయప్రదం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గురజాల వెంకట్ పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు బత్తుల వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బానోతు కోటేష్, అచ్చ నరేందర్, తమ్మిశెట్టి అశోక్, దుంపల ఓంప్రకాష్, గుండుగుల శ్రీధర్, ముత్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేసీఆర్

సూపర్‌బజార్ (కొత్తగూడెం): అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని విస్మరించారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గెలమయ్యలు ధ్వజమెత్తారు. ముఖ్యంగా దళితులను మోసం చేశారన్నారు. శేషగిరి భవన్‌లో శనివారం దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. మొదట సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కూనంనేని మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.అయోధ్యలు కూడా మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, జంగం మోహన్ రావు, శ్రీను, సలిగంటి శ్రీనివాస్, మారపాక రమేష్, వై.శ్రీనివాసరెడ్డి, మేదిని లక్ష్మి, ధనలక్ష్మి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రభుత్వ ఐటీఐలో అప్రంటీస్‌షిప్‌కు ఎంపికలు

సూపర్‌బజార్ (కొత్తగూడెం): రుద్రంపూర్ ప్రభుత్వ ఐటీఐలో హైదరాబాద్ బాలనగర్‌కు చెందిన ఎంటీఏఆర్ కంపెనీవారు ఈనెల 28న అప్రంటీస్‌షిప్‌కు ఎంపికలు నిర్వహించనున్నారని ఐటీఐ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆసక్తి ఉన్న అభ్యర్థులు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. **వాక్యం (ఎ):** రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య **"Planned Economy of India"**ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హాక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. **MRTP (Monopolies and Restrictive Trade Practices)** చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు

1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.

ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

గుర్తింపులో పొడుస్తున్న పొత్తు!

- హైదరాబాద్‌లో ఇరు సంఘాల నేతల భేటీ !
- గుర్తింపు ఎన్నికల్లో 'చుక్క' గుర్తుపైనే పోటీ

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల ఐక్య పోటీ?

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5వ తేదిన జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ కలిసి పోటీ చేసేందుకు నిర్ణయం జరిగింది. శనివారం ఈ విషయమై హైదరాబాద్‌లో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి నివాసంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు సమావేశమయ్యారు. సమావేశ వివరాలను ఇరు యూనియన్లకు చెందిన నాయకులెవరూ బయటకు వెల్లడించడం లేదు. విశ్వసనీయంగా తెలిసిన వివరాల ప్రకారం.. సింగరేణిలో రాబోయే ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న టీబీజీకేఎస్‌ను ఓడించేందుకు కలిసి పోటీ చేయడమే ప్రధాన లక్ష్యమని ఇరు యూనియన్లకు చెందిన నాయకులు భావిస్తున్నారు. సంజీవరెడ్డి నాయకత్వంలోని ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణిలో పనిచేస్తున్న సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కలిసి ఏఐటీయూసీకి మద్దతు తెలిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ వివరాలను నామినేషన్ల సమయంలో కార్మికులకు వివరించి ఓట్లు అడిగేందుకు ఇరు యూనియన్లకు చెందిన నాయకత్వం అంగీకారానికి వచ్చింది. ఎన్నికల్లో గెలిస్తే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీకి నాయకత్వంలో ఏ యూనియన్‌కు ఎంతెంత వాటా ఇవ్వాల్సి వస్తుందనే విషయాలను మాత్రం నాయకులు బయటకు పొక్కనీయడం లేదు. శనివారం జరిగిన చర్చల్లో ఏఐటీయూసీ తరపున

పై గుర్తుపైనే రెండు సంఘాలు కలిసి పోటీ చేయాలనుకుంటున్నాయి.

నర్సింహన్, వై.గట్టయ్య, వి.సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ తరపున జి.సంజీవరెడ్డి, బి.జనక్‌ప్రసాద్, బడికెల రాజలింగం, ఎస్.నర్సింహరెడ్డి, త్యాగరాజన్ పాల్గొన్నారు.

నేడు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ రాక

జీకే ఓసీని సందర్శించనున్న సైన్స్,టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ చైర్ పర్సన్ రేణుకాచౌదరి, 20 మంది సభ్యులు

సింగరేణి(కొత్తగూడెం):

కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతంఖని ఓపెన్‌కాస్ట్ (జీకే ఓసి)ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్రీ ఈ నెల 27న సందర్శించకనుందని ఏరియా జీఎం కేవీ రమణమూర్తి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటరీ కమిటీ ఓసీలలో పర్యావరణ పరిరక్షణ పద్ధతులను, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలను పరిశీలిస్తుందని తెలిపారు. సింగరేణి యాజమాన్యం పర్యావరణంపై తీసుకుంటున్న చర్యలు తెలుసుకుని పార్లమెంట్‌కు నివేదిక ఇస్తుందన్నారు. కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, 20 మంది సభ్యులు సందర్శిస్తారని వివరించారు. అనంతరం కమిటీ ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనుందని తెలిపారు. సింగరేణి సీఎండీ నడిమిట్ల శ్రీధర్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఏజీఎం (ఈ అండ్‌ఎం) సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ డి సాల్మన్, డీవైపీఎం కిరణ్‌బాబు పాల్గొన్నారు. ఈ నెల 31న కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం తెలిపారు.



మాట్లాడుతున్న కొత్తగూడెం ఏరియా జీఎం రమణమూర్తి

జేబీసీసీఐ చర్చలు 31వ తేదీకి వాయిదా

సింగరేణి (కొత్తగూడెం): ఈ నెల 24, 25వ తేదీల్లో ఢిల్లీలో జరిగిన జేబీసీసీఐ 10వ సమావేశం అసంపూర్తిగా ముగిసి ఈ నెల 31వ తేదీకి వాయిదాపడింది. రెండురోజులపాటు జరిగిన చర్చల్లో ప్రధానంగా కోలిండియా యాజమాన్యం మినిమమ్ గ్యారెంటీ బెనిఫిట్ (ఎంజీబీ) 20 శాతం.. మొదటి కేటగిరీ కార్మికుడికి రూ.4,888 పెరుగుదలకు అంగీకరించింది. ఇన్సెంటివ్ 3 శాతం, స్పెషల్ అలవెన్స్ 4 శాతం, హెచ్‌ఆర్ఏ 2 శాతం ఇవ్వాలని చర్చలు జరిగినా సయోధ్య కుదరలేదు. సింగరేణిలో కూడా 7 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోలిండియా యాజమాన్యం కోరగా.. జాతీయ కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. ఎల్ఎల్‌డీసీ, ఎల్‌టీసీ చెల్లింపులో కూడా ఎటువంటి పురోగతి లేదు. ఈ నెల 28వ తేదీలోపు ఇప్పటివరకు జరిగిన చర్చలపై కోలిండియా యాజమాన్యం ఒక డ్రాఫ్ట్‌ను తయారుచేసి కార్మిక సంఘాలకు ఇవ్వనున్నట్లు తెలిసింది. వీటిపై కార్మిక సంఘాలు పూర్తిస్థాయిలో చర్చించుకుని తమ అభిప్రాయాన్ని తెలియజేయాల్సి ఉంది.

ఆర్‌కే-1ఏ గనిలో విషవాయువు

శనివారం ఉదయం షిఫ్టులో పనుల నిలిపివేత



గనిలోకి దిగేందుకు వెళ్తున్న రెస్క్యూ సిబ్బంది

రామకృష్ణాపూర్(మంచిర్యాల జిల్లా): మందమర్రి ఏరియాలోని ఆర్‌కే-1ఏ భూగర్భ గనిలో ప్రమాదకర గ్యాస్ వెలువడింది. శుక్రవారం రాత్రి షిఫ్టులో 3వ సీమ్ 21 డిప్ డిస్ట్రిక్ట్‌లో సేఫ్టీ డిపార్ట్‌మెంట్ సిబ్బంది యథా ప్రకారం గ్యాస్ శాంపిల్‌ను సేకరించి పరిశీలించారు. ఆ పనిస్థలంలో 400 పీపీఎం గ్యాస్ ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా 50 పీపీఎం కంటే మించి గ్యాస్ ఉండొద్దు. 400 పీపీఎం ఉన్నట్లు తేలడంతో గని కార్మికులకు ప్రాణాపాయమని సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు గుర్తించారు. దీంతో ఆ ప్రదేశంలో పనులు బంద్ చేయించారు. కార్మికులను వెనక్కి పంపించివేశారు. శనివారం ఉదయం షిఫ్టును కూడా రద్దు చేశారు. రెస్క్యూ సిబ్బంది గనిలోకి దిగి గ్యాస్ వెలువడిన ప్రాంతంవైపు ఎవరూ వెళ్లకుండా గోడలు కట్టారు. ఎలాంటి ప్రమాదమూ జరగలేదు.

మూడో సీమ్‌లో భారీగా నిల్వలు

ఆర్‌కే-1ఏ గనిలో అపార బొగ్గు నిల్వలు ఉన్నట్లు తెలిసింది. దాదాపు మూడు నెలల పాటు ఉత్పత్తి చేసినా తరగని బొగ్గు నిల్వలు ఉన్నట్లు సమాచారం. ప్రమాదకరవాయివు వెలువడడంతో బొగ్గు వెలికితీయకుండా ఆటంకం ఏర్పడింది. కాగా ఏరియా జీఎం రాఘవులు ఉదయమే గని వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. జీఎం ఆదేశాల మేరకు స్థానిక, రామగుండం రెస్క్యూ సిబ్బంది గ్యాస్ వెలువడిన చోట గోడ కట్టేందుకు గనిలోకి దిగారు. ఎస్ఓటు జీఎం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ కృష్ణారావు, ఎస్ఓ రాంబరోస్, రెస్క్యూ స్టేషన్ ఇన్‌చార్జి జక్కారెడ్డి తదితరులు పనిస్థలాన్ని పరిశీలించారు.

కోటి మొక్కలు నాటాం

సింగరేణి సీఎండీ శ్రీధర్

సింగరేణి(కొత్తగూడెం): మూడో విడత హరిత హారం కార్యక్రమంలో సింగరేణి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించిందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన రెండేళ్లలో సంస్థ వ్యాప్తంగా కోటి యాభై లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాన్ని జూలై12వ తేదీ నుంచి ఆగస్టు 26వ తేదీ వరకు 46 రోజుల్లో పూర్తిచేశామని పేర్కొన్నారు. విజయవంతానికి కృచేసిన అధికారులు, కార్మికులు, వారి కుటుంబాలకు అభినందనలు తెలిపారు. సింగరేణి ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం హర్షణీయమని పేర్కొన్నారు.

ఏరియా	నాటినమొక్కలు
భూపాలపల్లి	12,3,5000
కొత్తగూడెం	7,50,554
బెల్లంపల్లి	5,92,000
శ్రీరాంపూర్	6,33,014
రామగుండం-1	3,86,000
రామగుండం-2	4,63,000
రామగుండం-3	4,09,000
మణుగూరు	4,60,600
ఇల్లెందు	4,20,660
మందమర్రి	3,65,366
కార్పొరేట్	3,74,127
ఉచితంగా పంపిణీచేసినవి	40,70,000
మొత్తం	1,01,27,811

ఏఐటీయూసీ సత్తా చాటాలి

సెంటినరీకాలనీ(పెద్దపల్లి జిల్లా): ఎన్నికల్లో అన్ని డివిజన్లలో ఏఐటీయూసీ జెండా ఎగురవేసి, సత్తా చాటాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై. గట్టయ్య అన్నారు. గుర్తింపు సంఘంగా గెలుపొందిన టీబీజీకేఎస్ కార్మికులకు చేసిందేమీలేదన్నారు. శుక్రవారం ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులనుద్దేసించి ప్రసంగించారు. కార్మికుల పక్షాన పోరాటం చేసే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ మాత్రమేనని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీకి పట్టం కట్టాలని కోరారు. గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో హక్కులు సాధించామని టీబీజీకేఎస్ నాయకులు చెప్పుకుంటున్నారని, జాతీయ సంఘాలు లేకుండా వారు ఏమి సాధించారో తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి వైవీ రావు, నాయకులు జూపాక రాంచందర్, సార రమణయ్య, మర్రి రాజు, మొండయ్య, రఘోత్తం, సాంభ వివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్‌ను ఆదరించాలి

కాసిపేట(మంచిర్యాల జిల్లా): కార్మికుల వెంట ఉండి ప్రతిపక్షపాత్ర పోషిం చిన హెచ్ఎంఎస్‌ను ఈసారి ఎన్నికల్లో ఆదరించాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. శనివారం మందమర్రి ఏరియా కాసిపేటగనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం హెచ్ఎంఎస్‌తోనే సాధ్యమని అన్నారు. మందమర్రి ఏరియాలో ఇప్పటి వరకు మూడుసార్లు ఏఐటీయూసీని గెలిపిస్తే ఉన్న హక్కులు పోగొట్టి, ప్రైవేటీకరణకు ఆజ్యం పోసిందని ఆరోపించారు. ఒక్కసారి ఐఎన్‌టీయూసీని గెలిపిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నా ఏమీ చేయలేకపోయిందన్నారు. రెండుసార్లు టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే.. గ్రూపులు, అంతర్గత విభేదాలు సృష్టించడం తప్ప కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. అన్ని సమయాల్లో కార్మికుల వెంట ఉన్న హెచ్ఎంఎస్‌ను కార్మికులు గెలిపించుకోవాలన్నారు. ఏరియా వైస్‌ప్రెసిడెంట్ బోనాల శ్రీనివాస్, కేంద్రకార్యదర్శి జీవన్ జోయల్, నాయకులు మణిరాంసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, నో ముల లక్ష్మణ్, సుదర్శన్ పాల్గొన్నారు.

సీఐటీయూను గెలిపించాలి

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): జేబీసీసీఐ ఒప్పందాలు సింగరేణిలో అమలు కావాలంటే సీఐటీయూను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. శనివారం జీడీకే-11వ గనిలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. జేబీ సీసీఐ ఒప్పందాలను అమలు చేయడంలో, మైనింగ్, టెక్నీషియన్, ఎస్‌అండ్‌పీసీ, పారామెడికల్, సాంప్లింగ్ మజ్దూర్ తదితర కార్మికులకు కేడర్ స్కీంలు ఇప్పించడంలో ప్రాతినిధ్య సంఘాలైన హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10వ వేతన ఒప్పందంలో తీవ్ర జాప్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జీ-1 అధ్యక్ష, కార్యదర్శులు టి.నరహరిరావు, మెండె శ్రీనివాస్, పానుగంటి కృష్ణ, యు.కనుకయ్య, జి.మల్లయ్య, పూసాల మొండయ్య, బుర్ర తిరుపతి, సురేష్‌బాబు, మునుకుంట్ల రామన్న తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా

పండగలు జరుపుకోవాలి

- ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా మతపెద్దలు చూడాలి
- జిల్లా ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా



మాట్లాడుతున్న ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా

కొత్తగూడెంక్రైం: జిల్లాలోని ప్రజలంతా కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన శాంతికమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పూర్వీకులు మనకిచ్చిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని, ఈ విధమైన ఘనతను మనకు ఇచ్చిన పూర్వీకులకు మనం ఎంతో ఋణపడి ఉన్నామన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పండగలు జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకున్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మత పెద్దలు మాట్లాడుతూ.. జిల్లాలో పోలీస్ యంత్రాంగం చాలా బాగా పనిచేస్తుందని ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తున్నారని ఎస్పీకి తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం, మణుగూరు, ఇల్లెందు, పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలకు చెందిన అన్ని మతాల పెద్దలు, ఎస్‌బీ సీఐ సుబ్బారావు, సీఐలు షుకూర్, రమేష్, మొగిలి, శ్రీనివాసులు, ఎస్సైలు ఆశోక్, కరుణాకార్, అడ్మిన్ ఆర్‌ఐ కృష్ణ పాల్గొన్నారు.

21 నుంచి శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

పెద్దమ్మతల్లి ఆలయ పాలకమండలి సమావేశం తీర్మానం అమోదం



పెద్దమ్మగుడి పాలక వర్గ సమావేశం

పాల్వంచరూరల్: మండల పరిధిలోని కేశవా పురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువై ఉన్న శ్రీకనకదుర్గ (పెద్దమ్మతల్లి) ఆలయంలో శనివారం ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. వచ్చే నెల 21నుంచి 30వ తేదీ వరకు దసరా ముందు నిర్వహించనున్న శ్రీదేవీశరన్నవరాత్రిమహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పాలక మండలి సమావేశం తీర్మానం అమోదించింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ మాస్టార్ ప్లాన్‌ను దేవాదాయశాఖ స్థపతి, అర్కిటెక్‌లతో రూపొందించిన మాస్టార్ ప్లాన్‌ను ఎమ్మెల్యే పరిశీలించి సూచించిన మెరకు తిరిగి తయారు చేయాలనీ సమావేశం తీర్మాణం అమోదించినట్లు ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంలో ఆలయ పాలక మండలి చైర్మన్ కోడిబాల శౌరి, ధర్మకర్తలు మేషు శాంతమ్మ, పోతురాజు వెంకటేశ్వర్లు, చారుగుండ్ల రమేష్, ఆరుద్ర సత్యనా రాయణ, భూక్యా చంద్రశేఖర్, తిమ్మిరి నరేం ద్రబాబు, భూక్యా జామ్లా, యాల్లావుల రాజ మల్లు, పురాణం పురుషోత్తమ్మశర్మలు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక

కొత్తగూడెం అర్బన్: రాష్ట్ర, జిల్లా చదరంగ సమాఖ్య సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్‌–17 చదరంగ పోటీలలో పాల్గొనేందుకు గానూ, జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలు సెప్టెంబర్ 3న కొత్తగూడెంలో జరుగనున్నాయని టోర్నమెంట్ డైరెక్టర్ ఎం.వి.స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసక్తి గల అండర్‌–17 క్రీడాకారులు జనన ధృవీకరణ పత్రాలతో సెప్టెంబర్ 2వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీలలో విజేతలైన నలుగురు బాలురు, నలుగురు బాలికలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని, పోటీలు స్విస్‌లీగ్ పద్ధతిలో జరుగుతాయని, పోటీలకు ఆర్బిటర్‌గా విజయ్‌కుమార్, సమన్వయకర్తగా సాంబశివరావు వ్యవహరిస్తారన్నారు. పూర్తి వివరాలకు 94406 65109 సంప్రదించాలన్నారు.

రెండో విడత ఐటీఐ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

భద్రాచలంఅర్బన్: రెండో విడత ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ రెసిడెన్షియల్ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. వెబ్‌సైట్ అడ్రస్.. http:// iti. telangana. gov. in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి దగ్గరిలోని ఏదైన ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 29, 30 తేదీలలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. దివ్యాంగులు మాత్రం తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ (అప్రంటీస్) హైదరాబాద్, వరంగల్ కార్యాలయాలలో ఈనెల 30వ తేదీన వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఐటీఐ, భద్రాచలంలో కానీ, సెల్ 7997973369లో సంప్రదించవచ్చని తెలిపారు.

లక్ష్య సాధనకు పని చేయాలి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి దయానందస్వామి




పిల్లలకు వ్యాక్సిన్ ఇస్తున్న దృశ్యం

కొత్తగూడెం అర్బన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంఆర్ వ్యాక్సిన్ వందశాతం పూర్తి చేయడానికి ముం దుండి పని చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా ధికారి దయానందస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని ఏపవర్ హౌజ్‌బస్తీ అంగన్‌వాడీ కేంద్రం లో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దయానందస్వామి మాట్లాడుతూ.. జిల్లాలో 2, 66,055 మంది పిల్లలకు గానూ 1,65767 పిల్లలకు ఇప్పటి వరకు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, బడి బయట గల పిల్లలకు అత్యంత సమస్యాత్మక ప్రాంతాలలో గల పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను సెంటర్‌కు తీసుకోచ్చి ఎంఆర్ వ్యాక్సిన్ ఇప్పించటంలో ప్రధాన పాత్ర పోషించలన్నారు. రానున్న రోజుల్లో లక్ష్య సాధనకు అందరూ కలిసి పని చేయాలన్నారు. అన్నీ జాగ్రత్తలు తీసుకొని, రిజిస్టర్ తప్పక పాటించాలదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పులి గీత, కౌన్సిలర్లు రాపెల్లి పద్మవతి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సంజీవరాజు, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

407 అడుగులకు చేరిన కిన్నెరసాని

ఒక గేటు ఎత్తి గోదావరిలోకి 5000 క్యూసెక్కుల నీరు విడుదల





కిన్నెరసాని ప్రాజెక్టు గేటు ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం, (ఇన్‌సెట్) కిన్నెరసాని లెవల్ దృశ్యం

పాల్వంచరూరల్: ఎగువన కురుస్తున్న వర్షానికి వరద వచ్చి చేరడంతో కిన్నెరసాని రిజర్వాయర్ నీటి మట్టం గణనీయం గాపెరిగింది. 407 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం గల కిన్నెరసాని జలాశయం ఈఏడాది శని వారం నాటికి నిండి నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరిం దని ప్రాజెక్టు సైడ్ ఇంజనీర్ తెలిపారు. ఇన్‌ఫ్లో 3000 వేల క్యూసెక్కుల ఉండగా ప్రాజెక్టు గేటు ఎత్తి 5000 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

ఆగస్టులో గరిష్ట స్థాయి లెవల్ ప్రాజెక్టుకు సురక్షితమేనా?

కిన్నెరసాని రిజర్వాయర్‌లో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ చివరి వారం లేదా అక్టోబర్ మొదటి వారంలో రిజర్వాయర్‌లో గరిష్టస్థాయి నీటిమట్టం లేవల్‌ను అధికారులు మెయింటెన్ చేసేవారు. కాని ఈసారి ఆగస్టు చివరివారం నుంచి గరిష్ట స్థాయి నీటి మట్టాన్ని నిల్వ చేయడం విశేషం. ఉదయం సమయంలో ప్రాజెక్టు గేట్లు ఎత్తే పరిస్థితి ఉండదు. ఒకవేళ గేట్లు ఎత్తితే 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. అధికారులు కనీసం ముందు జాగ్రత్త లేకుండా పూర్తి స్థాయిలో నీటిని నిల్వ ఉంచడం ప్రమాదకరమే అని ఇంజనీరింగ్ శాఖ ఇంజనీర్లు అంటున్నారు.

జిల్లాలో స్టాండింగ్ కమిటీ పర్యటన

సింగరేణి, కేటీపీఎస్, ఐటీసీ, హెవీవాటర్ ప్లాంట్‌ల సందర్శన

సాక్షి, కొత్తగూడెం: సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్స్ స్టాండింగ్ కమిటీ రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. రాజ్యసభ సభ్యురాలు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆది, సోమవారాల్లో కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరులలో పర్యటించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు సుజాతనగర్ మండలానికి చేరుకోనున్న అక్కడి రైతులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొనున్నారు. అక్కడి నుంచి 2.45 గంటలకు సింగరేణి గనులను సందర్శించి, అధికారులతో చర్చించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) ప్లాంట్‌ను సందర్శించి, అధికారులతో సమావేశం కానున్నారు. 28న ఉదయం 7 గంటలకు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దర్శించుకోనున్నారు. 10 గంటలకు అశ్వాపురంలోని హెవీ వాటర్ ప్లాంట్ కు చేరుకుని, అక్కడ భారజల కర్మాగారాన్ని సందర్శించి, అధికారులతో సమావేశంకానున్నారు. 2.30 గంటలకు ఐటీసీ సందర్శన, అధికారులతో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు జిల్లా పర్యటనను ముగించుకుని తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

28న అశ్వాపురంలో..

అశ్వాపురం: ఈనెల 28న మణుగూరు భారజల కర్మాగారాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, సభ్యుల బృందం సందర్శించనున్నట్లు జీఎం జితేంద్ర శ్రీవాత్సవ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ ఎంపికలు

ఖమ్మంస్పోర్ట్స్: జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ ఎంపికలను ఉమ్మడి జిల్లా క్రీడాకారులకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవీ రమణయాదవ్ శనివారం తెలిపారు. ఈ ఎంపికలను ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతాయని, ఆసక్తి గల క్రీడాకారులు పుట్టిన తేదీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు తీసుకుని రావాలన్నారు. రెండు జిల్లాల క్రీడాకారులు ఎంపికల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జగిత్యాలలో జరిగే మూడో సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

హలో సాక్షి..
అశ్వారావుపేట 9848264234
అశ్వారావుపేట రూరల్ 9441167892
దమ్మపేట 9908037645
ములకలపల్లి 9666359181
చంద్రుగొండ 9441421611



ఘనంగా వినాయక చవితి



చంద్రుగొండ రాజీవ్‌నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: వినాయకచవితి పండుగ వేడకలు చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్లలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. చంద్రుగొండలోని రాజీవ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద జెడ్పీటీసీ సభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, టీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు కొడకండ్ల వెంకటరెడ్డి, సారేపల్లి శేఖర్, కీసరి కిరణ్‌కుమార్‌రెడ్డి, చీదళ్ళ పవన్‌బాబు, సోము కృష్ణమాచారి, పులి సత్యం, మధు పాల్గొన్నారు.

వీధి వీధికీ వినాయక మండపాలు



అశ్వారావుపేటలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అశ్వారావుపేట: వినాయకచవితి సందర్భంగా అశ్వారావుపేటలో వీధి వీధికీ వినాయకుడి మండపాలు ఏర్పాటు చేశారు. శుక్ర, శని వారాల్లో భక్తులు అధిక సంఖ్యలో వినాయకుడిని దర్శించుకుని పూజలు చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్, గాంధీబొమ్మ సెంటర్, పాత ఎక్సైజ్ స్టేషన్ రోడ్డు, పేపర్‌మిల్లు, కెమిలాయిడ్స్, పామాయిల్ ఫ్యాక్టరీలలో ఎప్పటి లాగానే విఘ్నేశ్వర మండపాలు నిర్మించి పూజలు చేస్తున్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



నిమజ్జనం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

దమ్మపేట: గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసే పలు ప్రాంతాలను శనివారం సాయంత్రం స్థానిక సీఐ రవికుమార్, ఎస్ఐ జలకం ప్రవీణ్‌కుమార్‌లు పరిశీలించారు. మండలంలో ఆదివారం పలు గ్రామాల్లోని గణపతి విగ్రహాలను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు. దీనిలో బాగంగా నిమజ్జనం చేసే చెరువు ప్రాంతాలను వారు పరిశీలన చేశారు. స్థానిక పేరంటాళ్ల చెరువులో ఆదివారం దమ్మపేటలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. దీంతో అక్కడ చెరువు పరిస్థితిని శనివారం సాయంత్రం సీఐ, ఎస్ఐలు పరిశీలించారు.

గణపతీం భజే..



గణపతి నవరాత్రి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.. వాడవాడలా మండపాలను ఏర్పాటు చేసి.., వాటిలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు.. ఆ గణనాథునికి ఇష్టమైన వంటకాలు.., ఆహార పదార్థాలతో నిత్యం పూజలు చేస్తున్నారు..

కొలువుదీరిన వినాయకుడు



మంగపేటలో పూజలు చేస్తున్న భక్తులు

ములకలపల్లి: వినాయక చవితి పండుగ సందర్భంగా గురువారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి విగ్రాహాలను ప్రతిష్ఠించారు. భక్తులు మండపాల వద్ద కొలువైన బొజ్జగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా వివాహాలు చేసుకున్న దంపతులు స్వామివారికి ప్రత్యేంగా పూజలు నిర్వహించి ఉదయం నుంచి సాయంత్రం వరకు భజనలు చేశారు. యువకులు మండపాల వద్ద రాత్రి వేళ కోలాటాలతో సరదాగా గడిపారు.

నవరాత్రులు ప్రారంభం



పామాయిల్ ఫ్యాక్టరీలో పూజలు చేస్తున్న మేనేజర్ దంపతులు

దమ్మపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలను జరుపుకోనున్నారు. దమ్మపేటలో లక్ష్మీ మెడికల్, గాంధీబొమ్మ సెంటర్‌లతో పాటు, కొత్తపేట, అర్బన్ కాలనీ, బంజారా కాలనీల్లో గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేశారు. ఆయా సెంటర్ల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి, ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. దమ్మపేట గాంధీబొమ్మ సెంటర్, లక్ష్మీ మెడికల్ సెంటర్ వద్ద ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పామాయిల్ కర్మాగారంలో: మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఫ్యాక్టరీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.

విఘ్నాలు తొలగాలని..







మామిళ్లవారిగూడెంలో పూజలు చేస్తున్న తాటి


అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని మామిళ్లవారిగూడెం, నారాయణపురం, ఆసుపాక, గుమ్మడవల్లి, ఊట్లపల్లి, వినాయకపురం, తిరుమలకుంట, పాపిడిగూడెం, అనంతారం, గాండ్లగూడెంతోపాటు అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగ వేడుకలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు మండపాల్లో వినాయక విగ్రహాలను కొలువు దీర్చి వివిధ రకాల పూజలు చేశారు.

ట్రైకార్ చైర్మన్, ఎమ్మెల్యే పూజలు: వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేశారు.









అశ్వారావుపేట వీధుల్లో కొలువుదీరిన గణపతి విగ్రహాలు..

మట్టి గణపతే.. మన గణపతి



పూజలు చేస్తున్న యువకులు

దమ్మపేట: ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వినాయకుని విగ్రహాలతో నీటి కాలుష్యం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నా ప్రజల్లో మాత్రం మార్పురావడం లేదు. రసాయన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందనే విషయం ఆ యువకుల్లో గట్టిగా నాటుకుపోయింది. మట్టి గణపతి విగ్రహాన్ని తామే ఎందుకు తయారు చేయకూడదని దమ్మపేటలోని మార్కెట్‌యార్డు వీధిలోని యువకులు మట్టి వినాయకుని విగ్రహాన్ని తయారు చేసి ప్రతిష్ఠిచారు. వారిని ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

12
మన అశ్వారావుపేట
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం । ఆగస్టు । 27 । 2017



వెండితెర



తెలుగు
జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30; **ఫిదా:** శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30. **వాసుకి:** శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30. **నేనేరాజు నేనేమంత్రి:** సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30; **గౌతంనంద:** శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వైశాఖం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,

శాంతియుతంగా జరుపుకోవాలి

దమ్మపేట: వినాయక చవితి, బక్రీద్ పండుగలను హిందూ, ముస్లింలు వివాద రహితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, ముస్లి మతపెద్దలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సెప్టెంబర్ 2న బక్రీద్ పండుగతో పాటు, గణపతి విగ్రహాల నిమజ్జనం కూడా ఉందని తెలిపారు. దీంతో ఆ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇరువ ర్గాల పెద్దలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నమాజు చేసే సమయంలో గణేష్ మండపాల వద్ద మైక్‌లను బంద్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నమాజు సమయంలో గణపతి విగ్రహాల నిమజ్జనం నిలిపివేయాలని గణేష్ ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. అందరూ సంతోషంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో ఎస్‌ఐ జలకం ప్రవీణ్‌కుమార్, ముస్లిం మత పెద్దలు ఎంఏ కబీర్, పట్టణ వ్యాపార ప్రముఖుడు గుడిమెట్ల ముక్తేశ్వరరావు, బుడే, సుబ్బారావు, పాష, బాను, జానీ ఉన్నారు.



ముస్లిం నేతకు సూచనలు చేస్తున్న సీఐ రవికుమార్

అధికారికంగా నిర్వహించాలి

దమ్మపేట: తెలంగాణ విమోచనా దినోత్సవం సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ ఓబీసి మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మద్దిశెట్టి శామ్యూల్ డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం స్థానిక తహసీల్దార్ ఎం భద్రకాళికి బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశానికి 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్య్రం వచ్చినప్ప టికి, హైదరాబాద్ సంస్థానం మాత్రం 1948 సెప్టెంబర్ 17 నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి అయిందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రల్లో హైదరాబాద్ సంస్థానం నుంచి విడిపోయిన జిల్లాల్లో సెప్టెంబర్ 17ను అక్కడ ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నా రని తెలిపారు. తెలంగాణలో మాత్రం తెలంగాణా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం విచారకరమ న్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుక్కా గంగాధర యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుతనేని విశ్వేశ్వర రావు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రాసూరి నాగరాజు, పార్టీ మహి ళా, గిరిజన, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు రాసూరి వరలక్ష్మీ, రేసు నాగప్రశాంత్, బజ్జూరు శ్రీనివాసరావు, బుక్కా రామారావు, కొలికిపోగు మునలయ్య, సోయం బొజ్జి, చెన్ను రామారావు, బుక్కా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ధర్నాను జయప్రదం చేయాలి: ఏటీఎఫ్

దమ్మపేట: ఐటీడీఏ పరిధిలో పనిచేస్తోన్న ఉపాధ్యాయులందరికి ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలు చేయాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరే షన్ (ఏటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ఈ నెల 28న భద్రాచలం ఐటీడీఏ ఎదుట ఏటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండలంలో ప్రచారం చేపట్టారు. పట్వారీగూ డెం పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఓ 3కు విఘాతం కలగకుండా, ఏజెన్సీ ప్రాంతంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ ఉండే విధంగా రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏటీఎఫ్ రాష్ట్ర నాయకులు సోయం శ్రీనివాసరావు, కట్టం వెంకటేశ్వర్లు, సడియం కృష్ణ, కుర్సం రమే షబాబు, మండల నాయకులు పొట్టా దశరథ, కారం సురేష్, బేతి రామకృష్ణ, కాకా నాగమణి, కుంజా వీరభద్రం, రాంబాబు తదితరు లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామారావు



మాట్లాడుతున్న బాలునాయక్

చట్టాలను దుర్వినియోగం చేయొద్దు

చంద్రుగొండ: గిరిజన చట్టాలను అధికార పార్టీలోనే మండల నాయ కుడు దుర్వినియోగం చేస్తున్నాడని గుగులోతు బాలునాయక్ ఆరోపించారు. మండలంలోని గానుగపాడు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిన్నపాటి గొడవలు జరిగినా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించి గిరిజనేత రులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు, పోలీసులు ఇలాంటి అక్రమ కేసులను ప్రోత్స హించడం సరికాదని ఆయన అన్నారు. సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు గుగులోతు చందర్‌నాయక్, గుగులోతు తోప్యా, జి హరిలాల్, బాణోత్ రంగా, వెలగల రామారావు, ఇస్లా వత్ భగ్యా, బోడా రమేష్, కుంజా వెంకటేశ్వర్లు, భీలు పాల్గొన్నారు.

గోపాలరావుకు పరామర్శ



పరామర్శకు వచ్చిన నాయకులు

చంద్రుగొండ: గానుగపాడు సొసైటీ చైర్మన్ ఇంజం గోపాలరావును గిరిజన సంఘాల నాయకులు శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన గోపాల రావు హైదరాబాద్ చికిత్స అనంతరం ఇంటికి వచ్చారు. కార్యక్రమంలో గుగు లోతు చందర్, గుగులోత్ శివ, మాళోత్ మోహన్, గుగులోతు తోప్యా, గుగులోతు బాలు, ఇస్లావత్ భగ్యా, వెలగల రామా రావు, జి హరిలాల్, బోడా రమేష్, కుంజా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు నిర్వహించాలి

అశ్వారావుపేటరూరల్: మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 29, 30వ తేదీల్లో అ న్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వ హించాలని ఎంఈఓ పెండెకంట్ల కృష్ణయ్య కోరారు. ఈ మేరకు ఆయన శనివారం విలే కరులతో మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 29న బాలికలకు ఖోఖో, కబాడ్డీ, వాలిబాల్, అథ్లెటిక్స్, 30న బాలుర విభాగంలో పోటీలు నిర్వహించాలన్నారు.

విద్యార్థులకు వ్యాక్సినేషన్

చంద్రుగొండ: మండలంలోని బెండాల పాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠ శాలలో విద్యార్థులకు శనివారం బీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. పాఠశాలలోని మొత్తం 135 మంది విద్యార్థులకు వ్యాక్సి న్లు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుం జా సావిత్రి, ఉపసర్పంచ్ కారం నర్సింహా రావు, ఎస్‌ఎంసీ చైర్మన్ గుర్రం మున య్య, పాఠశాల హెచ్‌ఎం గ్రేజెల్డా ఉన్నారు.

క్లుప్తంగా..

పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు



చెక్‌పోస్టు వద్ద పోలీసులు

అశ్వారావుపేట: అశ్వారావుపేట సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పోలీసు చెక్‌పోస్టును సీఐ టి.రవికుమార్ శనివారం ప్రారంభించారు. బక్రీద్ పండుగ సంద ర్భంగా గోవులను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు ఈ చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై జలకం ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ



వితరణ అందజేస్తున్న ఎంఈఓ

చంద్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం జామెంట్రీ బాక్సులను ఎంఈఓ సత్తెనపల్లి సత్య నారాయణ పంపిణీ చేశారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు సుజాత అందించిన నగదు రూ. 2 వేలతో విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందిం చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హనుమకొండ రవికు మార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం : రేషన్ సరఫరా
రామ్‌నరేష్
ములకలపల్లి, తహసీల్దార్



ప్రశ్న: మండలంలో ఎన్ని రేషన్ దుకాణాలు ఉన్నాయి?
జవాబు: మండలంలో మొత్తం 19 రేషన్ దుకాణాలు ఉన్నాయి.
ప్రశ్న: ప్రతి నెల ఎంత కోటా ఇస్తున్నారు.
జవాబు: మండలానికి 1820 క్వింటాళ్ల 30 కేజీలు బియ్యం సరఫరా అవుతోంది.
ప్రశ్న: ప్రతి నెల డీలర్లు ఏ తేది నుంచి ఏ తేది వరకు సరు కులు పంపిణీ చేస్తారు?
జవాబు: ప్రతి నెల 1నుంచి 16 వరకు అదనంగా మూడు రోజుల పాటు సరుకులు పంపిణీ చేస్తారు.
ప్రశ్న: కొత్త రేషన్ కార్డుల కోసం ఎంత మంది దరఖాస్తు లు చేసుకున్నారు?
జవాబు: రేషన్ కార్డుల కోసం ఎవరు దరఖాస్తులు చేసు కోలేదు. చేస్తే వెంటనే పంపిస్తాం.
ప్రశ్న: సమయపాలన పాటించడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై మీ అభిప్రాయం?
జవాబు: ప్రతినెల మీటింగ్ పెట్టి చెబుతాం, పాటించక పోతే చర్యలు తీసుకుంటాం.

పర్ణశాల: పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో పంచాయతీ అధికారులు విద్యుత్‌ను వృథా చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రధాన రహదారి వెంట వీధి దీపాలు రాత్రి పగలని తేడా లేకుండా వెలుగుతున్నాయి. ప్రతి రోజు విద్యుత్ వృథా అవుతుంది. కాని ఎవరు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.



పంపిన వారు: రవి, గ్రామస్తుడు, పర్ణశాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

ఘనంగా గణనాథుడి పూజలు

- వాడవాడలా కొలువు దీరిన వినాయక విగ్రహాలు
- మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న పూజలు

భద్రాచలం: పట్టణంలో వినాయక చవితి సందర్భంగా గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాలేజీ సెంటర్‌లో శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం ప్రాంగణంలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా మెడికల్ కాలనీలో గల ముత్యాలమ్మ వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మాగంటి సూర్యం కుటుంబ సమేతంగా విచ్చేసి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా పట్టణంలోని నెహ్రూ మార్కెట్ ఏరియాలో ఏర్పాటు చేసిన మండపంలో భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య పూజలు నిర్వహించారు. అలాగే ఇందిరా మార్కెట్, యూబీ రోడ్, లారీ యూనియన్ ఆఫీసుతో పాటు పట్టణంలోని వివిధ చోట్ల ఆయా ఉత్సవ నిర్వాహక కమిటీల ఆధ్వర్యంలో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు.



గణపతి విగ్రహానికి పూజలు చేస్తున్న మాగంటి సూర్యం



ఇందిరా మార్కెట్‌లో కొలువుదీరిన గణనాథుడు

భద్రాద్రిలో బందోబస్తు:– గణపతి నవరాత్రి ఉత్సవాలతో పాటు, గోదావరిలో నిమజ్జనానికి వినాయక విగ్రహాలను భద్రాచలం తీసుకొచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పట్టణంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.



గణపయ్యకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పర్ణశాల: గణపతి నవ రాత్రులను పురష్కరించుకుని శుక్రవారం గ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. ముందుగా అనేక రూపాలతో ఉన్న గణపయ్య విగ్రహాలను మేళతాలాలతో శోభ యాత్ర నిర్వహించి మండపాలలో ప్రతిష్ఠించారు. గణపతికి ఇష్టమైన కుడుముడు, ఉండ్రాల్లు, ఆకుపత్రిలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న దృశ్యం

దుమ్ముగూడెం: జై..జై..గణేషా..జై కొట్టు గణేషా అంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను మండల వాసులు శుక్రవారం జరుపుకున్నారు. దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి కళావేదికపై గ్రామ యువకులు గణేష్ విగ్రహాన్ని నెలకోల్పారు. కాగా ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి రవీందర్ కుమార్ ఆధ్వర్యంలో విగ్రహ దాత దుమ్ముగూడెం గ్రామానికి చెందిన పాదం నాగేశ్వరరావు (అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్), ధనలక్ష్మీ దంపతులు, పాదం పూర్ణప్రకాశరావు, నీరజ దంపతులు, వాకా రామ్మూర్తి, అనూరాధ దంపతులు ఇచ్చిన గణేష్ విగ్రహాన్ని మండపంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మండలంలో పలు గ్రామాలలో వినాయక చవితి నవరాత్రులు ఘనంగా ప్రారంభించారు.

భద్రాచలంటౌన్: మట్టి గణపతే మహా గణపతని, పర్యావరణ రహిత గణపతి ఉత్సవాలు జరపాలంటే మట్టి గణపతినే పూజిస్తూ మానవ మనుగడను కాపాడాలని భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని తెలంగాణ పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు పీవీ కృష్ణమాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆకర్షణీయమైన రంగులతో, పర్యావరణానికి హాని కలిగించే కెమికల్స్ వలన నదులు, వాగులు కలుషితమవుతాయన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ వసంతరావు, ట్రెజరర్ ముత్యాల ప్రవీన్, సభ్యులు రామ్ ప్రసాద్, జమ్మి సాయిరామ్, ముత్యాల సాగర్ పాల్గొన్నారు.

చర్ల: వినాయక చవితి పర్వ దినాన్ని పురష్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో గణపతి విగ్రహాలను ప్రతిష్టించారు. మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేకంగా అలంకరించారు. తదితర గ్రామాలలో వీధి వీధినా విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.

న్యూస్‌బాక్స్

రామాలయంలో అన్నదానానికి రూ.లక్ష వితరణ



ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న నర్సింహారాజు

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమానికి సూర్యాపేటకు చెందిన టీ రాఘవ కృష్ణారావు, సీత దంపంతులు రూ.1 లక్ష వితరణగా అందజేశారు. శనివారం రామాలయాన్ని దర్శించుకున్న వారు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారు అమ్మవారు, అభయాంజనేయ స్వామి వారి ఆలయాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కౌంటర్‌లో వితరణ చెల్లించారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని ఆలయ పర్యవేక్షకులు నర్సింహారాజు అందజేశారు.

భద్రాచలం ఎంఈఓగా వెంకటేశ్వరరావు

భద్రాచలం: మండల విద్యాశాఖాధికారిగా కె వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. బూర్గంపాడు ఎంఈఓగా పనిచేస్తున్న కె వెంకటేశ్వరరావును భద్రాచలానికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి ఉత్తర్వులిచ్చారు. ఇప్పటి వరకూ ఇన్‌చార్జి ఎంఈఓగా పనిచేసిన జయరావు అనారోగ్య కారణాలతో సెలవులో వెళ్లటంతో పాటు, ఎంఈఓగా పనిచేసేందుకు విముఖత వ్యక్తం చేయటంతో అనివార్యంగా కేవీని నియమించారు. భద్రాచలంలో ఎక్కువగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఒత్తిళ్లతోనే ఇన్‌చార్జి ఎంఈఓ బాధ్యతల నుంచి జయరావు తప్పుకున్నారనే ప్రచారం ఉంది.



కె. వెంకటేశ్వరరావు

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మణుగూరు డీఎస్పీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

భద్రాచలంటౌన్: భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణపతి విగ్రహాల నిమజ్జనానికి జరుగుతున్న ఏర్పాట్లను మణుగూరు డీఎస్పీ అశోక్‌కుమార్ శనివారం పరిశీలించారు. గోదావరి తీరంలోని నిమజ్జనం ప్రాంతాన్ని సంబంధిత శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. విగ్రహాలను తరలించేందుకు ప్రత్యేక రహదారి ఏర్పాటు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గతం సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎటువంటి సంఘటనలు జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ పీవీ రామకృష్ణ, పట్టణ సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ కరుణాకర్, వీఆర్‌ఓ కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అనాథలను ఆదరించాలి..

–వికాస తరంగిణి బాధ్యులు గట్టు వెంకటాచార్య

భద్రాచలంటౌన్: అనాథలను ఆదరించాలని భద్రాచలం వికాస తరింగిణి బాధ్యులు గట్టు వెంకటాచార్య అన్నారు. శనివారం స్థానిక సరోజిని వృద్ధా శ్రమంలో పట్టణంలోని భగవద్రామనుజ సేవా సమితి, వికాస తరంగిణిల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధులకు బట్టల పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు ఈ విధంగా సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ వృద్ధాశ్రమానికి భవిష్యత్తులో మరింత చేయూత అందిస్తానన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దోసపాటి రాము, పరిమి సోమశేఖర్, కడాలి నాగరాజు, పాడిచేటి వనజ, సత్యలక్ష్మీ, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



భద్రాచలంఅర్బన్: పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ వెనుక భాగాన నూతనంగా ఏర్పడిన కాలనీకి వెళ్లడానికి సరైన రహదారి లేక కాలనీవాసులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అపరిశుభ్రంగా కాలనీ ఉండటంతో ఈ కాలనీలో పందుల, దోమల సంచారం ఎక్కువగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.

గొట్టాల రామకృష్ణ, భద్రాచలం



వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.

అర్జున్‌రెడ్డి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

వీఐపీ–2
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

భద్రాచలంటౌన్: రాష్ట్రంలో పేద విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1480కోట్లు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి నిఖిల్ అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2లక్షల 50వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో సాయి, హరీష్, అరుణ్, రాజా, ఫణి పాల్గొన్నారు.

నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్: పోలవరం ముంపు కారణం చూపి భద్రాచలం నుంచి విడదీసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలపాలని, భద్రాచలం అభివృద్ధి కోసం డిమాండ్ చేస్తూ ఒక రోజు నిర్వహించే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని బహుజన సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎవీ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు దున్న ధర్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ సలహాలు, సూచనలతో సంఘీభావం తెలపాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల గాంధీ, పట్టణ సహాయ కార్యదర్శి పిలకా ధనరెడ్డి పాల్గొన్నారు.

రేగుంటలో వైద్య శిబిరం

చర్ల: మండల ప్రభుత్వ వైద్యశాల పరిధిలో గల రేగుంటలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ నాగరాజు గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 20 మందికి జర్వాలు ఉండడంతో వారి నుంచి రక్త నమూనాలు తీసుకున్నారు. వారందరికీ మందులు పంపిణీ చేయడంతో పాటు జ్వరాలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. శిబిరంలో హెచ్ఈఓ బాబూరావు, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బురదలో విద్యార్థుల అవస్థలు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం సీఎస్ఐ పాఠశాల ప్రాంగణలో వర్షం పడితే విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. తరగతి గదులలోకి వెళ్లాలన్నా..బయటకు రావాలన్నా..బురదలోనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఓ చిన్నారి విద్యార్థిని బురదలో నడవలేక పోతుండడంతో తోటి విద్యార్థులు ఆ చిన్నారిని చేతులు పట్టుకుని బయటకు తీసుకు వచ్చారు. అధికారులు స్పందించి పాఠశాల ప్రాంగణంలో గ్రావెల్ వేసి చదును చేయాలని కోరుతున్నారు.

ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేయండి

చర్ల: ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాకు ఆదివాసీ ఉపాధ్యాయులంతా వేలాదిగా హాజరుకావాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కోరం పూర్ణచందర్‌రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్శిక నాగేశ్వరావు, పాయం రమణయ్య, కల్లూరి కృష్ణ, కాకా సత్యనారాయణ, సోయం ఆనందరావు, తాటి నర్సింహమూర్తి, జయమ్మ, అరుణకుమారి, రాజేశ్వరి, భానుప్రియ, నాగమణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న నిర్వహించనున్న కలెక్టరేట్ల ముట్టడిని జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి. మురళీమోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శులు ఉయికా బాలకృష్ణ, పీ నర్సింహారావు, దేవమణి, వెంకటేశ్వర్లు, ఈ వెంకటేశ్వర్లు, కేజీబీవీ ప్రత్యేకాదికారి జయసుధ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భద్రాచలంటౌన్: ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని తెలంగాణ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏ కార్యాలయాల ఎదుట నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏటీఎఫ్ ప్రఛార కార్యదర్శి సప్కా నాగరాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర్సం అంజయ్య, బోదెబోయిన జయబాబులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బాలరాజు, శ్రీనివాస్, రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలో లక్ష్మీనగరంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో ఆ సంఘం నాయకులు అనెం బాలరాజు, కుంజా శ్రీను, కల్లూరి రాంప్రసాద్, విఠల్, అరుణకుమారి, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ



మాట్లాడుతున్న బులికృష్ణ

భద్రాచలంటౌన్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ అన్నారు. శనివారం గ్రీన్ భద్రాద్రి సంస్థ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో, వీధిలో, మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో జీఎస్ శంకరరావు, పీవీ కృష్ణమాచారి, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు దేశప్ప, భూపతిరావు, మాధవరెడ్డి, కడాలి నాగరాజు, తిరుమల రావు, ప్రసాదరావు, రాంప్రసాద్, ప్రవీణ్, పావని పాల్గొన్నారు.

అధికారులు సహృదయంతో మెలగాలి

బాల నేరస్తుల పట్ల అధికారులు సహృదయంతో మెలగాలని భద్రాచలం ఫస్ట్‌క్లాస్ జ్యూడిషీయల్ మేజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జేఎఫ్‌సీ కేకేవీ బులికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ''జ్యూవెనల్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్స్, పోలీస్ ఆఫీసర్స్, మెంబర్స్ ఆఫ్ స్పెషల్ జ్యూవెనల్ పోలీస్ యూనిట్స్ ట్రెనింగ్ ప్రొగ్రాం''కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలీస్, ఫారెస్ట్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ అధికారులకు ఖమ్మం న్యాయవాది శ్రీనివాసశర్మ, శ్రీమతి పావని హైకోర్టు న్యాయవాది బాల నేరస్తుల చట్టాలపై, భారత రాజ్యాంగంలోని పలు అంశాలు, బాలుర హక్కుల గురించి పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంతరావు, పీవీ కృష్ణమాచారి, అంబేద్కర్, తిరుమల రావు, వైద్యుల వెంకటేశ్వర్లు, ఎంవీ రమణ, నర్మద, శ్రీనివాసాచారి, బీఎస్ ప్రసాద్, రాంప్రసాద్, ఎస్ఐ కరుణాకర్, అడిషనల్ ఎస్ఐ హరిసింగ్ రాథోడ్, భద్రాచలం పోలీస్ అధికారులు, ఫారెస్టు అధికారులు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

అవినీతి వీఆర్వోలను సస్పెండ్ చేయాలి

దుమ్ముగూడెం: మండలంలో సింగవరం, మారాయిగూడెం పంచాయతీలకు చెందిన ఇద్దరు వీఆర్వోలు పలు అక్రమాలకు పాల్పడుతున్నారని, ధృవ పత్రాల మంజూరి, పట్టా పాస్ పుస్తకాల పేరుతో అమాయక ఆదివాసీలను మోసం చేస్తున్నారని, వారిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) జిల్లా కార్యదర్శి సోయం కామరాజు డిమాండ్ చేశారు. శనివారం అచ్యుతాపురంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడారు. అమాయక ఆదివాసీలకు పట్టా పాసు పుస్తకాలు ఇప్పిస్తామని 3వేల నుంచి 5 వేల వరకు నగదు వసూలు చేస్తున్నారని, వారి ఇండ్ల వద్దనే నాటు కోళ్లతో వంట చేసుకుని అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ విలాసవంతంగా గడుపుతున్నారని విమర్శించారు. అవినీతికి పాల్పడుతున్న వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు గట్టుపల్లి శ్రీను, ప్రసాద్, రాము, బాలు, సూరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు జగపతిరావు మృతి

చర్ల: మండలంలోని జీపీపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుందర జగపతిరావు (89) శనివారం అనారోగ్యంతో స్వగ్రామంలో మృతి చెందారు. ఆయన మృతి విషయాన్ని తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లపు దుర్గాప్రసాదరావు, మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు బండారు రామకృష్ణ, కారంపూడి సాల్మన్‌రాజ్, సతీష్, కడెం సర్వేశ్వరావు ఇర్పా వెంకటి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎడారి సత్యనారాయణ, సీపీఎం నాయకులు లంక వెంకట్, మురళీ, చుక్కయ్య, సీపీఐ మండల కార్యదర్శి తాతాజీ ఉన్నారు.

ఇంటర్వ్యూ

ఆదిలక్ష్మి
ఐసీడీఎస్ సూపర్‌వైజర్

అంశం: పిల్లలకు, గర్భిణులకు పోషకాహారం



ప్రశ్న: మీ పరిధిలో ఎన్ని అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి ?

జవాబు: నా పరిధిలో 19 అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి.

ప్రశ్న: ఎంతమంది పిల్లలు ఉన్నారు.?

జవాబు: 07 నెలల నుంచి 3సంవత్సరాల లోపు పిల్లలు 931మంది, 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలు 569మంది ఉన్నారు.

ప్రశ్న: వీరందరికి ఎలాంటి పోషకాహారం ఇస్తున్నారు.?

జవాబు: ప్రభుత్వం సరఫరా చేస్తున్న బాలామృతం, కుర్‌కురే, గుడ్లు, తప్పనిసరిగా ఇస్తాము. వారి బరువును కూడా ప్రతి నెల తూకం వేస్తాము.

ప్రశ్న: బాలింతలకు, గర్భిణులకు ఎలాంటి ఆహారం ఇస్తారు?

జవాబు: బాలింతలకు, గర్భిణులకు 200ఎంఎల్ పాలు, కూరగాయలతో భోజనం పెడతాం.

– భద్రాచలం టౌన్



వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్య

మణుగూరు: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బండారిగూడెం వ్యాపారస్తుల నిర్వహిస్తున్న 39వ నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ అశోక్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పట్టణపరిధిలోని గోల్డ్ షాపులైన్, సుందరయ్యనగర్, కోదండరామాలయం, మేదరబస్తీలలో ఏర్పాటు చేసిన వినాయ మండపాలలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు దోసపాటి వెంకటేశ్వరరావు, బేతంచర్ల వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు, సొసైటీ ఉపాధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, పల్లపు తిరుమలేష్, మడి వీరన్న పాల్గొన్నారు.



పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

బూర్గంపాడు: మండలవ్యాప్తంగా గణనాథులు మండపాల్లో కొలువుదీరారు. వినాయకచవితి సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మండలంలో సుమారు 100మండపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. విద్యుద్దీపాలంకరణలతో మండపాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేశారు.



ఇరవెండిలో కొలువుదీరిన గణనాథుడు



మల్లెలమడుగులో...

అశ్వాపురం: జైజై గణేశా...జైకొడతా బొజ్జ గణేశా, గణపతి బప్పా మోరియా అంటూ గ్రామాలు మార్మోగుతున్నాయి. వినాయకచవితి పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని 13 గ్రామపంచాయతీల్లో గ్రామగ్రామాన గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా ఏకదంతుడైన బొజ్జ గణపయ్య విగ్రహాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.

గుండాల/ఆళ్లపల్లి: వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో శుక్రవారం గ్రామగ్రామాన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద మండపాలు, విద్యుత్‌లైట్లు ఏర్పాటు చేశారు. గణపయ్యకు ఉండ్రాళ్లు, కుడుములు, కొబ్బరి నైవేద్యంగా సమర్పించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గుండాల మండల కేంద్రంలో...



పీవీకాలనీలోని జాగృతి కార్యాలయంలో...

మణుగూరురూరల్: తెలంగాణ జాగృతి పీవీకాలనీ కార్యాలయంలో జాగృతి జిల్లా కన్వీనర్ కారంగుల మల్లీశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జాగృతి మహిళలు పద్మ, నర్సమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండలంలో వినాయకచవితి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్ని మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. భక్తులు లంబోదరుడికి నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.



పూజా కార్యక్రమంలో భక్తులు

వైభవంగా 'సంగీత జనకులం'



సంగీత జనకులంలో పాల్గొన్న చిన్నారులు

అశ్వాపురం: వినాయకచవితి పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని గౌతమీనగర్ కాలనీలో స్వరఝరి కళాసంగమం ప్రాంగణంలో శ్రీ లక్ష్మీగణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సంగీత జనకులం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. సంగీత విద్వాంసురాలు దేవులపల్లి సూర్యకుమారి ఆధ్వర్యంలో 30 మంది చిన్నారులు పాటలు, నృత్యాలు, సంగీత కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సాంస్కృతిక కార్యదర్శి బైరెడ్డి శ్రీనివాస్, భారజల కర్మాగారం అధికారులు పాల్గొన్నారు.

కార్మికులు సమ్మెలో పాల్గొనాలి

బూర్గంపాడు: శ్రమకు తగిన వేతనాల కోసం సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మెలో ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి కోరారు. శనివారం సారపాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సుప్రీంకోర్టు తీర్పుననుసరించి షెడ్యూల్డ్ ఏరియాలోని పరిశ్రమల్లో కనీస వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐటీసీలో కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కనీసవేతనం రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీఓల కాలపరిమితి ముగిసిన పాత జీఓలనే అమలుచేయటం దారుణమన్నారు. సమావేశంలో సంఘం నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, పుప్పరాజు, సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

మణుగూరు: సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న స్వచ్ పక్వాడ్‌పై చిన్నారులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు శనివారం పీవీకాలనీ సీఈఆర్ క్లబ్ నందు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏరియా పర్సనల్ మేనేజర్ ఆర్.సీతారాం హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని పరిసరాల పరిశుభ్రత బాలల నుంచే ప్రారంభంకావాలన్నారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి 29వ తేదీన బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సింగ్ శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు, పర్యావరణ అధికారి జి.నాగేశ్వరరావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్‌వెస్లీ, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ రాయుడు సీతారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న అధికారులు



వెండితెర



అర్జున్ రెడ్డి : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్ (బండారుగూడెం),శివం (సారపాక) బూర్గంపాడు,
ఆనందో బ్రహ్మ: సీతారామ థియేటర్

మట్టి విగ్రహాల పంపిణీ



న్యూకేంబ్రిడ్జి స్కూల్‌లో విద్యార్థులు తయారు చేసిన మట్టివిగ్రహాలు

మణుగూరురూరల్: మణుగూరు మండల ప్రజలకు లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. పట్టణంలోని న్యూకేంబ్రిడ్జి స్కూల్ విద్యార్థులతో మట్టివిగ్రహాలను తయారు చేయించారు. కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పీయూమోహన్, కార్యదర్శి వి.కృష్ణమోహన్, సభ్యులు పి.హరిబాబు, గాజుల రమేష్, వేచ్చా చంద్రశేఖర్, దండా రాధాకృష్ణ, వాసవీక్లబ్ అధ్యక్షుడు బండారు నర్సింహారావు, దోసపాటి వెంకటేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

Zone Guide

రేపు స్టాండింగ్ కమిటీ పర్యటన

బూర్గంపాడు: సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ, పర్యావరణ స్టాండింగ్ కమిటీ(పార్లమెంట్) సోమవారం పినపాక నియోజకవర్గంలో పర్యటించనుంది. స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణు కాచౌదరి ఆధ్వర్యంలో ఈ కమిటి ఐటీసీ పీఎస్‌పీడీ, అశ్వాపురం హెవీవాటర్‌ప్లాంట్‌లలో క్షేత్రస్థాయి పర్యటన జరపనుంది. ఇందుకు సంబంధించి కమిటి శనివారం టూర్‌షెడ్యూల్ ప్రకటనను విడుదల చేసింది.

ప్రెస్‌క్లబ్ సభ్యులకు క్రీడా పోటీలు

మణుగూరుటౌన్: జర్నలిస్టు డే పురస్కరించుకొని మణుగూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పాత్రికేయులకు క్రీడాపోటీలను సింగరేణి పర్సనల్ మేనేజర్ సీతారాం ప్రారంభించారు. పీవీకాలనీ సీఈఆర్‌క్లబ్ నందు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పూజారి చంద్రశేఖర్ తెలిపారు. తొలిరోజు క్యారమ్స్ సింగిల్, డబుల్స్ విభాగాలలో, షటిల్ సింగిల్, డబుల్స్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.

నూతన కార్యవర్గం ఎంపిక

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీలో సీఐటీయూ అనుబంధ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎంపిక చేశారు. యూనియన్ అధ్యక్షులు కే.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే పాషా, గౌరవ అధ్యక్షులుగా కే బ్రహ్మాచారి, ఆఫీస్ బేరర్లుగా సుధాకర్‌బాబు(కోశాధికారి), దుర్గాప్రసాద్, రాంబాబు, మోహన్‌రావు, నర్సింహారావు, అర్జున్, నాగరాజు, చుక్కయ్యలను నియమించారు.

'ఎస్సీ కార్పొరేషన్' ఇంటర్వ్యూలు

గుండాల: ఎస్సీ కార్పొరేషన్‌లో రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 28న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆళ్లపల్లి, గుండాల మండలాలకు చెందిన దరఖాస్తుదారులు ఒరిజనల్ సర్టిఫికెట్లుతో సోమవారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

మణుగూరుటౌన్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాతపెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని టీఎస్ టీటీఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోపి, జిల్లా కార్యదర్శి రాంసింగ్ అన్నారు. శనివారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు జరుప తలపెట్టిన సామూహిక సెలవుదినానికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్యాశంకర్, ప్రధాన కార్యదర్శి అజ్మీరా కిషన్, గౌరవ అధ్యక్షులు భూక్యా రవికుమార్, అసోసియేట్ అధ్యక్షులు ఏ.రాందాస్, కోశాధికారి ఐ.బాలాజీ, కార్యదర్శులు ఐ.భద్రు, బి.రాము, బి.భద్రు, ఎం.సుధాకర్, వీరన్న, వస్రాం, హతీరాం, రవీంద్ర, అంబాజీరావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డీఎంఅండ్‌హెచ్‌ఓ పర్యటన

పినపాక: మండలంలో శనివారం డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీని ఆయన పరిశీలించారు. అంతేకాకుండా మండలంలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి వీరబాబు, శ్రీధర్, సుధీర్‌నాయక్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వంటశాల ప్రారంభం

పినపాక: మండలంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్మించిన వంటశాలను కునారపు ప్రసాద్ తల్లిదండ్రులు బక్కయ్య, పార్వతమ్మ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వంటశాల నిర్మాణానికి రూ.40వేలు వితరణగా ఇచ్చిన ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు బలవంతంగా కాకుండా ఇష్టపూర్వకంగా చదువుకోవాలన్నారు. తాను కూడా ఇదే పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి వెళ్లానన్నారు. ఎంఈఓ వీరస్వామి, శ్రీనివాసరావు, హెచ్‌ఎం రాంచందర్, కేశవరావు, రాజు, గిరి పాల్గొన్నారు.

'కస్తూర్బా'లో బోధనేతర సిబ్బంది ఎంపిక

ఆళ్లపల్లి: అనంతోగు గ్రామంలో ఈ ఏడాది నూతనంగా కస్తూర్బాగాంధీ పాఠశాలను ప్రారంభించారు. ఈక్రమంలో బోధనేతర సిబ్బందికి గాను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. తహసీల్దార్ హరిచంద్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంఈఓ జగన్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. 4 పోస్టులకు గానూ 70 మంది దరఖాస్తులు చేసుకోగా నలుగురిని ఎంపిక చేశారు. పాఠశాలలో విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు కొనసాగున్నట్లు చెప్పారు.

ఆరోపణలు మానుకోవాలి

మణుగూరు: ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదని టీడీపీ ఆరోపణలను మానుకోవాలని టీఆర్ఎస్ నాయకులు ముత్యంబాబు, వలసాల వెంకటరామారావు, కుర్రి నాగేశ్వర్‌రావు అన్నారు .శనివారం స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోవారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పత్రికా ప్రకటనల ద్వారా చేస్తున్న ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఆరోగ్యంపై ప్రజలను చైతన్యపరచాలి

కరకగూడెం: గ్రామీణ ప్రాంత ప్రజలను ఆరోగ్యంపై చైతన్యపరచాలని జిల్లా వైద్య శాఖాధికారి దయానందస్వామి అన్నారు. శనివారం ఆయన మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, రిజిస్టర్లు, సిబ్బంది వివరాలు, ప్రసూతి కేసులు, కేసీఆర్‌కిట్ పంపిణీ అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలన్నారు. అనంతరం పద్మాపురం గ్రామంలో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీరబాబు, పినపాక వైద్య అధికారులు సుశీర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాక్సిన్ తప్పనిసరి

బూర్గంపాడు: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి రేవతి అన్నారు. నాగినేనిప్రోలు శాంతివిద్యానికేతన్‌లో శనివారం చిన్నారులకు వ్యాక్సినేషన్‌ను ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లల ఆరోగ్యానికి ఈ వ్యాక్సిన్ ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో డీపీఎంఓ సత్యనారాయణ, హెచ్ఈఓ సోమ్లానాయక్ పాల్గొన్నారు.



ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ

'మున్సిపాలిటీ ఎన్నికలు కోర్టు ధిక్కరణే'

మణుగూరుటౌన్: ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జీఓలను విడుదల చేసి మణుగూరు మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించడం కోర్టు ధిక్కరణ అవుతుందని ఆదివాసీ సేన కో కన్వీనర్ కుంజా గోపికర్ అన్నారు. శనివారం ఆదివాసీసేన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీ వ్యవహారం పూర్తిగా కోర్టు పరిధిలో ఉందని, ఈ విషయంపై అవగాహనలేని కొందరు జీవో విడుదల చేసి దానిని రహస్యంగా ఉంచుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం మణుగూరును గ్రామ పంచాయతీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కొర్సా ఆనంద్, సనప శివ, గణపతిరావు, శ్రీను, వెంకటేష్, సున్నం రామకృష్ణ పాల్గొన్నారు.

భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వినతి



మంత్రి తుమ్మలకు సమస్యలు విన్నవిస్తున్న కొల్లు మల్లారెడ్డి, మర్రి మల్లారెడ్డి

అశ్వాపురం: సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు త్వరితగతిన పరిహారం చెల్లించి న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి విన్నవించారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో వారు మంత్రి తుమ్మలను కలిశారు. ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న మంత్రి తుమ్మలను వారు పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్ట్ కెనాల్‌లో భూములు కోల్పోయి పరిహారం రాక నిర్వాసితులు ఇబ్బంది పడుతున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీపీ తెలిపారు. బీజీ కొత్తూరు గ్రామస్తులు కొల్లు ఉప్పల్‌రెడ్డి, మర్రి సాంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పట్టణంలోని 3వ వార్డులోగల జవహర్ విద్యాలయం వద్ద వీధి దీపం వెలగడం లేదు. ఆరు నెలలుగా ఇదే పరిస్థితి. రాత్రి వేళ చీకట్లో ప్రమాదాలు జరుగుతున్నాయి.

పంపినవారు: అల్తాఫ్ఆలీ, రైటర్బస్తీ, 3వ వార్డు, ఇల్లెందు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

న్యూస్‌బాక్స్

28న 'చలో కలెక్టరేట్'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

టేకులపల్లి: కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వాసం వరలక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చలో కలెక్టరేట్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కిషోర్‌సింగ్, రామకృష్ణ రాజు, ఎస్‌వో ఉషారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి రామానుజరావుకు నివాళి



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దిండిగల రాజేందర్

ఇల్లెందు: తెలంగాణ ఉద్యమ కవి దేవులపల్లి రామానుజరావు గొప్ప తత్వవేత్త అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. శనివారం ఇల్లెందు జగదాంబా సెంటర్‌లో ఏర్పాటు చేసిన శతజయంతి ఉత్సవాల సందర్భంగా భానోదయ యువజన సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు ఆవునూరి గణేష్, నాళ్ల భానుచందర్, విజయ్ వర్మ, శ్రావణ్, రామచంద్రారెడ్డి, మెరుగు కార్తీక్, మునిగంటి శివ పాల్గొన్నారు.

గణపతీం భజే..



గణపతి నవరాత్రి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.. వాడవాడలా మండపాలలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. గణనాథునికి ఇష్టమైన వంటకాలతో నిత్యం పూజలు చేస్తున్నారు.



టేకులపల్లి: బోడు క్రాస్ రోడ్డు సెంటర్‌లో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



టేకులపల్లి: నిఖిల ఆసుపత్రిలో పూజలు నిర్వహిస్తున్న వైద్యురాలు





టేకులపల్లి : వేడుకల్లో చిన్నారుల సందడి



పూజలందుకుంటున్న గణనాథుడు



ఇల్లెందు కూరగాయల మార్కెట్ ఏరియాలో..



ఇల్లెందు చెరువుకట్ట ఏరియాలో పూజలు



కొలువుదీరిన గణనాథుడు



గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు



వినాయకుడి మట్టి విగ్రహాలు పంచుతున్న దృశ్యం

12
మన ఇల్లెందు
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | ఆగస్టు | 27 | 2017



వెండితెర



తెలుగు

నేనే రాజు నేనే మంత్రి : శ్రీ సీతారామ 70 ఎం. ఎం. ఏ/సి (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.
లై : కళాంజలి 70ఎం.ఎం. ఏ/సి (ఇల్లెందు 98850 61620) 11.00, 2.00, 6.00, 9.00.
జయ జానిక నాయక: లలిత్ కళామందిర్ 70 ఎంఎం. (ఇల్లెందు) 11.00, 2.00, 6.00. 9.00.



భరించలేని దుర్వాసన
ఇల్లెందుఅర్బన్: స్టట్‌ఫిట్ ఏరియాలోని సింగరేణి సులభ్ కాంప్లెక్స్ పైప్‌లైన్ ధ్వంసమవడంతోమురుగు నీరు ఇలా బయటికొచ్చి ఇళ్ల ముందు చేరుతోంది. దుర్వాసనను బస్తీ వాసులు భరించలేకపోతున్నారు.

నివాస స్థలం పరిశీలన

టేకులపల్లి: సీతారామ ప్రాజెక్టు పరిధిలోని రోళ్ళపాడు, రుక్మాతండా, బీల్యతండా నిర్వాసితులకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు జెడ్పీటీసీ సమక్షంలో స్థల పరిశీలన జరిగింది. ఈ మేరకు శనివారం బేతంపూడి పంచాయతీ తొమ్మిదోమైలు తండా, సాయనపేట సమీపంలో పలు స్థలాలను పరిశీలించారు. సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో పరిశీలించి నివాస స్థలాలను ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్కినేని సురేందర్, తహసిల్దార్ సరికొండ అంజంరాజు, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్‌రావు, ఏఈ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు ఎంపిక

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని నంబర్ 2 బస్తీకి చెందిన ఉపాధ్యాయుడు,ప్రముఖ కవి కటుకోర్ఖ్వుల రమేష్ ఆటా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ మేరకు శనివారం ఆటా జాతీయ అధ్యక్షుడు చెక్కంటి శ్రీనివాసరావు నుంచి అవార్డు ఎంపిక లేఖ అందినట్లు రమేష్ చెప్పారు అక్టోబర్ 8వ తేదీన భద్రాచలం తాళ్లూరి పంచారక్షయ్య చారిటబుల్ ట్రస్ట్‌లో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అవార్డు అందుకోనున్నారు. రమేష్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్య, గ్రంథాలయశాఖ జిల్లా చైర్మన్ దిండిగల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు.

మెరుగైన విద్యనందించాలి

టేకులపల్లి: పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని టేకులపల్లి జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్ కోరారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలను సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. సదుపాయాలు ఉన్నవీ లేనివి పరిశీలించి హెచ్‌ఎం బెన్నితో మాట్లాడారు. మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రామ, దేవ్ సింగ్, శ్రీను, మంగీలాల్ ఉన్నారు.

పురుగుల అన్నం పెట్టారు..

- మైనార్టీ గురుకులం విద్యార్థుల ఆందోళన
- ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్



ప్రిన్సిపాల్‌తో విద్యార్థుల వాగ్వాదం



మైనార్టీ గురుకులంలో ఆందోళన ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఇల్లెందు: ఇల్లెందు మైనార్టీ గురుకులం పాఠశాలలో విద్యార్థుల పట్ల అక్కడి ప్రిన్సిపాల్ దురుసుగా ప్రవర్తిస్తుండటంతో ఆయన తీరుతో విసిగి వేసారిన విద్యార్థులు ఆందోళన చేపట్టారు. సుమారు 3 గంటల పాటు పాఠశాలలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. శనివారం పాఠశాలలో 243 మంది విద్యార్థులు ఉండగా సుమారు 20 మది విద్యార్థులకు భోజనం అందలేదు. గ్రుడ్డు సరిపడ అందించటం లేదు. మెనూ ప్రకారం అందించాల్సిన కూరగాయలు ఆహారంలో వడ్డించటం లేదు. పాఠశాలలో ఉదయం జరుగే ప్రార్ధనలో 7వ తరగతి విద్యార్థి షాహీద్‌ను కాలుతో తన్నాడు. భోజనం అందకపోవటంతో విద్యార్థులు భోజనం కోసం అల్లాడున్న సమాచారం అందుకున్న టీఆర్‌ఎస్‌వీ నేతలు పడిదల నవీన్, మెరుగు కార్తీక్‌లు పాఠశాల వద్దకు రాగా వారి పట్ల ప్రిన్సిపాల్ ముద్దసిర్ హుస్సేన్ దురుసుగా ప్రవర్తించారు. పాఠశాలకు చేరిన విద్యార్థి నాయకులు నవీన్, కార్తీక్‌లకు అక్కడి విద్యార్థులు తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్‌తో చర్చించేందుకు వెళ్లిన నేతల పట్ల దురుసుగా వ్యవహారించటంతో ఆందోళణ చేపట్టారు. మూడు గంటల పాటు విద్యార్థులు ఆందోళణ చేపట్టి ఉన్నతాధికారులకు మౌఖిక పిర్యాధు చేశారు. ఇక్కడి ప్రిన్సిపాల్ ముద్దసిర్ హుస్సేన్, వార్డెన్ ఫయాజ్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

మదర్ థెరిసాకు ఘన నివాళి

మదర్‌థెరిసా జయంతి వేడుకలను ఇల్లెందు నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు. థెరీసా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పలు చోట్ల విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్టేషన్, మున్సిపల్ కార్యాలయం, పలు ప్రభుత్వ పాఠశాలలకు మదర్‌థెరీసా చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. – ఇల్లెందు



ఇల్లెందులో నివాళులర్పిస్తున్న దృశ్యం



తహసీల్దార్ శ్రీనివాస్‌కు చిత్రపటాన్ని అందజేస్తున్న రాంబాబు



టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో..

పెరిగిన వేతనాలను అమలు చేయాలి

ఇల్లెందుఅర్బన్: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శుక్రవారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) ఆధ్వర్యంలో ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారయణకు వినతి పత్రం అందజేశారు. ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్, కోశాధికారి రాసుద్దీన్‌లతో పాటుగా రవి, మురళి,రాందాస్, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ఇల్లెందు: భద్రాచలం ఐటీడీఏలో పని చేస్తున్న ఓ అధికారి అమాయక గిరిజనులను ఆసరాగా చేసుకుని మతమార్పిడిలను ప్రోత్సహిస్తున్నాడని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు చింత ఉపేందర్ ఆరోపించారు. శనివారం ఇల్లెందు కరెంటాఫీఎస్ సెంటర్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రెకార్ రుణాలు ఆశ చూపి అమాయక గిరిజనులను మతం మార్పిడి చేస్తున్నాడని, మాత మార్పిడి వల్ల రానున్న కాలంలో గిరిజనులు ఉపాధి అవకాశాలు కోల్పోతారని అన్నారు. అలాంటి అధికారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈసం రమేష్, సరేందర్, పొడియం రఘు, బొల్లి శంకర్, పూనెం లక్ష్మయ్య, గోవర్ధన్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

భోజ్యానాయక్
మున్సిపల్ డీఈ, ఇల్లెందు
అంశం : అక్రమ నల్లాలు



ప్రశ్న: పట్టణంలో అక్రమ నల్లా కనెక్షన్లు ఎన్ని ఉంటాయి?
జవాబు: సుమారు వెయ్యి వరకు అక్రమ నల్లా కనెక్షన్లు ఉన్నట్లు మా పరిశీలనలో తేలింది.
ప్రశ్న: రెగ్యులర్ నల్లా కనెక్షన్‌లు ఎన్ని ఉంటాయి?
జవాబు: 3 వేలకు పైగా రెగ్యులర్ కనెక్షన్లు ఉన్నాయి.
ప్రశ్న: అక్రమ నల్లా కనెక్షన్‌లున్నట్లు పరిశీలన చేశారా?
జవాబు: ఇటీవల అక్రమ నల్లా కనెక్షన్ల మీద పరశీలన చేయగా సుమారు 2 వేల వరకు ఉన్నట్లు నిర్ధారించాం.
ప్రశ్న: వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు. ..?
జవాబు: అక్రమ నల్లా కనెక్షన్లు ఉన్న వారంతా తక్షణం రెగ్యులరైజ్ చేసుకోవాలని కోరుతున్నాం
ప్రశ్న: అక్రమ నల్లాలు రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం ఉందా?
జవాబు: అక్రమంగా నల్లాలు పొందిన వారు నల్లా ఏర్పాటు చేసుకున్న నాటి నుంచి నేటి వరకు నెలకు రూ. 150 బిల్లుతో పాటు ఇతర చార్జీలు చెల్లించాలి..
ప్రశ్న: పేదలకు రూ.1 నల్లా కనెక్షన్ ఇచ్చారా...?
జవాబు: రూ. 1 నల్లా కనెక్షన్ ఇంత వరకు ఇవ్వలేదు. ఇందు కోసం ఎవరూ ధరఖాస్తు చేయలేదు.
ప్రశ్న: నల్లా కనెక్షన్ పొందడానికి ఎం చేయాలి?
జవాబు: దరఖాస్తుతో పాటు ఇంటి ఆధార పత్రాలు, మ్యాప్, ఇంటి పన్ను చెల్లిస్తున్న రషీదులు, ఆధార్‌కార్డు, బ్యాంకు చలానా చెల్లించాలి..ఏఈ పరిశీలించిన తర్వాత దూరాన్ని, రోడ్డు కటింగ్ ఇతర చార్జీలు కలిపి డిపాజిట్ నిర్ధారిస్తారు. ఆ తర్వాత డిపాజిట్ చెల్లించిన వారంలో బుక్ అందజేస్తాం.

సాక్షి
ఆదివారం | ఆగస్టు |
27 | 2017
weekend
8&9


సాయిగణేశ్, శ్రీవైష్ణవి, ఖమ్మం


మట్టి ప్రతిమతో పూజారి తనుష్, ఖమ్మం


అశ్రిత శేషారత్నం, సత్తుపల్లి


మట్టి గణపతితో బాలుడు, బోదులబండ


ప్రియహాసిని, మనోహర్, ఖమ్మం


ఊటుకూరు వెంకట మనోజ్ఞ సంశ్రిత, 7వ తరగతి, ఖమ్మం


కళ్యాణి, జంపన్న, సురేందర్, పవన్ కొత్తతండా, మాధారం


మట్టి వినాయకుడి ప్రతిమ వద్ద పూజలు చేస్తున్న బాలిక


మట్టి గణపతితో విద్యార్థులు


సాయి చంద్రహాస్, ఖమ్మం

మట్టి గణపయ్య..

పర్యావరణ హితమయ్యా..

వీధి వీధినా, ఇంటింటా బొజ్జ గణపయ్య కొలువుదీరాడు. రెండు రోజులుగా పూజలందుకుంటున్నాడు. కానీ మా వినాయకుడు.. పర్యావరణ హితుడు అంటున్నారు చిన్నారులు. నిజమే. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీ వీధిలో పోటాపోటీగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. రంగురంగుల ప్రతిమలను కొలువుదీర్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలు విరివిగా వినియోగించిన విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించారు. కొందరు మాత్రం పర్యావరణ హితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజిస్తున్నారు. ఇందులో పెద్దలకంటే పిల్లలే ముందున్నారు. భక్తుల్లో పర్యావరణ స్పృహ గతం కంటే పెరిగినా ఇంకా చైతన్యం రావాలని పలువురు పేర్కొంటున్నారు. మట్టి విగ్రహాల ప్రతిష్ఠను ప్రోత్సహించేందుకు 'సాక్షి' గణపయ్య చిత్రాలను ఆహ్వానించగా.. వెల్లువలా వచ్చాయి. వాటిలో కొన్ని మీకోసం..


సాయి నితిన్‌రెడ్డి, ఖమ్మం


చుంచు అమర్‌నాథ్, హార్వెస్ట్ స్కూల్, ఖమ్మం


ఉజ్వల్ సాయి రాహుల్, ఖమ్మం


ఖమ్మంలో పూజలో నిమగ్నమైన బాలుడు


మట్టి గణపతితో బచ్చోడు జెడ్పీఎస్ఎస్ 7వ తరగతి విద్యార్థులు, ఖమ్మం



'ఎకో' వినాయకుడి విగ్రహాలతో చిన్నారులు


గుండాల : తయారు చేసిన మట్టి విగ్రహాలతో వి. శ్రియ, చిన్నారులు


పి.విష్ణు, 7వ తరగతి, ఖమ్మం

